Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 143 శుక్రవారం, జనవరి 31, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad





# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

## 18మంది మృతదేహాలను వెలికి తీసిన సహాయక బృందాలు

**ల్యాండ్ అయ్యే సమయంలో ఢీకొన్న హెలికాప్టర్ నదిలో కుప్పకూలిన విమానం, హెలికాప్టర్ ఎటిసి సమాచారం ఇచ్చి 30 సెకన్లలోనే ప్రమాదం**

**వాషింగ్టన్,జనవరి30:** అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం.. మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న పోటోమాక్ నదిలో కూలిపోయాయి. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30



గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విఛిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది.

### తొక్కిసలాట ఘటనతో
# ప్రభుత్వం అప్రమత్తం

**కుంభమేళాలలో పలు మార్పులకు శ్రీకారం**
**మరింత పకడ్బందీగా భద్రతా చర్యలు**



**ప్రయాగరాజ్,జనవరి30:** ప్రపంచంలో అతిపెద్ద మత సంస్కృతి పండుగ అయిన మహా కుంభమేళా 2025 ఉత్సవం ఈసారి కీలక మార్పులతో జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న ఈ మహా కుంభమేళాలో భక్తుల రద్దీ, రవాణా వ్యవస్థ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో యూపి ప్రభుత్వం మరింత పక్కాగా ఏర్పాట్లు చేసింది. అందుకు అనుగుణంగా మార్పులు చోటు చేసుకున్నాయి. ఇవి ఉత్సవం సక్రమంగా నిర్వహించేందుకు తోడ్పడనున్నాయి. ఈ మార్పులు భక్తులు సురక్షితంగా ఆయా ప్రాంతాలను చేరుకోవడానికి సహాయపడతాయి. ఈ మహా కుంభమేళాలో మున్ముందు మళ్లీ విషాదాలు జరక్కుండా ఇలాంటి కీలక మార్పులు తీసుకున్నారు. ఈ సారి భక్తుల రద్దీని నియంత్రించడానికి, ముఖ్యంగా ప్రధాన ఘాట్ల దగ్గర ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటోంది. ప్రతి గంటకు ఒక సెట్ కొంతమంది భక్తులను మాత్రమే అనుమతించడం ద్వారా రద్దీని కంట్రోల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ముఖ్యమైన ఘాట్ల వద్ద రద్దీని తగ్గించడం, భక్తులకు బాగా ప్రాధాన్యత ఇవ్వడం, వృద్ధులు, వికలాంగులు, మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు ఈ చర్యలు తీసుకోబడినట్లు ప్రభుత్వం తెలిపింది. మహా కుంభమేళా ప్రాంతంలో పర్యటించే భక్తుల రవాణాను బాగా కంట్రోల్ చేయడం కోసం ఫిబ్రవరి 4 వరకు 'నో వెహికల్ జోన్' అమలు చేయాలని నిర్ణయించారు.

### బీఆర్ఎస్ కార్పొరేటర్ల
# అరెస్టు అక్రమం

**: కేటీఆర్**



**హైదరాబాద్,జనవరి30:** జీహెచ్ ఎంసీ పాలకమండలి సమావేశంలో హైదరా బాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు బీఆర్ఎస్ కార్పొరేటర్‌లను అరెస్టు చేయడం దుర్మార్గం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకి గెంటేస్తారా? అని నిలదీశారు. గత సంవత్సరం పెట్టిన బడ్జెట్ నిధులను కనీసం కూడా ఖర్చు చేయకుండా.. మరోసారి అవే కాగితాలపైన అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్

**మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్,**
## సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్,జనవరి30:** జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల .

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

**న్యూఢిల్లీ,జనవరి30:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారం భం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దే శించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసం గిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు




హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిల పక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెం ట్‌కు తీసుకు రానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్ట నున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిల పక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే.

# అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టు చేస్తారా

**: హరీశ్‌రావు**

**హైదరాబాద్,జనవరి30:** జీహె చ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తు న్నాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని అడిగితే అరెస్టు లు చేస్తారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై మండి పడ్డారు. రాష్ట్రా నికి గుండె కాయ



లాంటి హైదరాబాద్ నగరా న్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ వైఖరిని నిలదీస్తే మార్షల్స్‌తో కార్పొరేటర్లను బడ్జెట్ కౌన్సిల్ నుంచి బయటికి పంపిస్తారా? అని రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే అమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజాస్వామికం. మీ నిరంకుశ వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రజల తరుపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### జాతిపితకు రాష్ట్రపతి
## ప్రధాని నివాళి

**రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు**




**న్యూఢిల్లీ,జనవరి30:** జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు.

### విద్యాసంస్థల్లో దివ్యాంగులకు
# 5 శాతం రిజర్వేషన్లు

**హైదరాబాద్,జనవరి30:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఆయా వర్గాల విద్యార్థుల ప్రవేశాలకు గరిష్ఠ వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు అందజేశారు. దివ్యాంగుల హక్కుల చట్ట నిబంధనల ప్రకారం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు.ఐజీతీజీ ంణణజీసలిజీ :
సైలెంట్ గా సెట్ చేస్తున్న కాజల్ అగర్వాల్.. లైనప్ మాములుగా లేదుదివ్యాంగులను మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించి, ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయనున్నారు.

### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు
# బాంబు బెదిరింపు




**హైదరాబాద్,జనవరి30 :**హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో బాంబు ఉందంటూ బెదిరింపులు కావడం కలకలం రేపింది. ఓ ఆగంతకుడు సైబరాబాద్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి ఎయిర్‌పోర్ట్‌లో బాంబు ఉందంటూ హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కాగా, ఈ బాంబు బెదిరింపు కాల్ ఫేక్ అని తేలింది. కామారెడ్డికి చెందిన ఓ వ్యక్తి ఈ కాల్ చేసినట్టు గుర్తించారు. అయితే, నిందితుడికి మతిస్థిమితం లేదని అధికారులు తెలిపారు.

### పాఠశాల విద్యలో విప్లవాత్మక
# మార్పులకు శ్రీకారం

**పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం**
**బెంగళూరు ఎక్ స్టెప్ -ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం**

**హైదరాబాద్,జనవరి30:** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించి ంది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్ధతులను,



సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులలో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. ఎక్ స్టెప్- ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు.

# రోజూ బ్రౌన్ రైస్ తింటే.. మన శరీరంలో జరిగేది ఇదే..!



**హైదరాబాద్ :** అప్పట్లో మన పూర్వీకులు ఎక్కువగా సహజసిద్ధమైన ఆహారాలనే తినేవారు. కానీ ఇప్పుడు అన్నీ కృత్రిమ ఆహారాలు అయిపోయాయి. ఇక రైస్ విషయానికి వస్తే తెల్లగా మల్లెపువ్వులా ఉంటేగానీ ఎవరూ తినడం లేదు. కానీ ఇలాంటి రైస్‌ను తినడం అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వైట్ రైస్ అనేది మనకు అనేక రకాలుగా చేటు చేస్తుందని అంటున్నారు. వైట్ రైస్‌కు బదులుగా బ్రౌన్ రైస్‌ను తినాలని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. ఒకప్పుడు మన పూర్వీకులు బ్రౌన్ రైస్‌నే అధికంగా తినేవారు. కానీ ఇప్పుడు మనం తింటున్న వైట్ రైస్ కారణంగా మనకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అయితే బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బ్రౌన్ రైస్‌ను తింటే పలు రోగాలు నయం అవుతాయని వారు అంటున్నారు.గుండె ఆరోగ్యానికి..బ్రౌన్ రైస్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. అలాగే గుండె జబ్బులు వచ్చే రిస్క్ కూడా చాలా వరకు తగ్గుతుంది. బ్రౌన్ రైస్‌ను కాస్త తింటే చాలు, కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా తక్కువ ఆహారం తీసుకుంటారు. దీంతో క్యాలరీలు తక్కువగా లభిస్తాయి. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. బ్రౌన్ రైస్‌ను తింటే అధిక బరువును తగ్గించుకోవడంతోపాటు బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. బ్రౌన్ రైస్ వల్ల షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ రైస్ ఎంతగానో మేలు చేస్తుంది.జీర్ణ వ్యవస్థకు..బ్రౌన్ రైస్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ముఖ్యంగా గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్దకం సైతం తగ్గుతుంది. జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. బ్రౌన్ రైస్‌ను తింటే శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అవుతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. బ్రౌన్ రైస్ ఎముకల ఆరోగ్యానికి కూడా ఎంతగానో మేలు చేస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను వృద్ధి చేయడం కోసం ఎంతగానో సహాయ పడుతుంది.

ఎవరు తినకూడదు..?మెదడు యాక్టివ్‌గా పనిచేసేందుకు బ్రౌన్ రైస్ ఎంతగానో సహాయం చేస్తుంది. దీని వద్ద మెదడు చురుగ్గా ఉంటుంది. ఉత్తేజంగా మారుతారు. ఇలా బ్రౌన్ రైస్ వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ ఆరోగ్యకరం అయినప్పటికీ ఇందులో ఉండే ఫైబర్ కారణంగా కొందరికి ఈ రైస్‌ను తింటే ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. కనుక అలాంటి వారు బ్రౌన్ రైస్‌ను తినకూడదు. ఇక ఈ రైస్‌ను తిన్నాక ఎలాంటి సమస్య రావడం లేదు అనుకుంటే సాగించవచ్చు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు.. పునరుద్దరణకే ప్రాదాన్యం

## : కేంద్ర మంత్రి కుమారస్వామి

**అమరావతి :** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడ్డ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరుగదని కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి కుమారస్వామి మరోసారి స్పష్టం చేశారు. ప్లాంట్‌ను పునరుద్దరించడమే ధ్యేయ ంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.ఇటీవల కేంద్రం విశాఖ స్టీల్‌కు ప్యాకేజీ ప్రకటించిన అనంతరం తొలిసారిగా విశాఖకు వచ్చిన మంత్రి కుమారస్వామితో పాటు మరో మంత్రి శ్రీనివాస వర్మకుఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఇద్దరు మంత్రులు, ఎంపీలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు.దాదాపు నాలుగు గంటలకు పైగా సంబంధిత అధికారులు, కార్మికులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ప్యాకేజీతో ప్లాంట్ సమర్ధ నిర్వహణ అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా



సమావేశంలో మంత్రి కుమార స్వామి మాట్లాడారు.2030లోపు విశాఖ ప్లాంట్ 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ తమకు లక్ష్యంగా నిర్దేశించారని వివరించారు. ప్రస్తుతం 35వేల కోట్ల అప్పులుగా ఉన్న ప్లాంట్‌ను పరిరక్షించేందుకు తాము అధికారంలోకి రాగానే రెండు విడతలుగా ఆర్థిక సహాయం అందజేసా మన్నారు. జులైలో ప్లాంట్‌ను సందర్శించిన తరువాత ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, పునరుద్దరించడానికి చర్యలు తీసుకుంటామన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు.రూ. 11,440 కోట్లు ప్యాకేజీమొదటి, రెండు విడతలుగా విడుదల చేసిన నిధులతో బ్లాస్ట్ ఫర్నేస్ మొదలు పెట్టాం , దీంతో ఉద్యోగులు, కార్మికులు సమర్ధవంతంగా పనిచే యడంతో కేంద్రం మరో రూ. 11,440 కోట్లు ప్యాకేజీ ఇచ్చింది. ఇచ్చిన నిధులను ఏ విధంగా ఖర్చు చేసి స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి గురువారం సందర్శిం చామని తెలిపారు. వచ్చే జూన్, జులైలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపాం.కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోంఈ సంవత్సరాంతంలోగా ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోమని అన్నారు. ప్లాంట్‌ను ఎలాగైనా పరిరక్షించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. సెయిల్‌లో కలపడమా, ప్రభుత్వ పరంగా నడపడమా అనేది భవిష్యత్‌లో తెలుస్తుందని అన్నారు.

# ఆర్థిక సర్వే అంటే ఏంటీ..? బడ్జెట్‌కు ముందే ఎందుకు ప్రవేశపెడతారు..?




**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పిస్తారు. బడ్జెట్‌కు ముందురోజు అంటే శుక్రవారం ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. ఈ సర్వే గత సంవత్సరంలో ప్రభుత్వం పనితీరుపై సమగ్ర విశ్లేషణను అందించే వివరణాత్మక రిపోర్ట్‌కార్డ్ లాంటిది. ఈ సర్వే జీడీపీ, వృద్ధి, ద్రవ్యోల్బణం, ఉపాధి వంటి వివిధ కీలక విషయాల రించి వివరిస్తుంది. అలాగే, కొత్త ఆర్థిక అవకాశాలు, భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్ల గురించి చెబుతుంది. అలాగే, ఆర్థిక పురోగతికి ఆటంకం కలిగించే అంశాలు ఏమైనా ఉంటాయా? ఎలా ఎదుర్కోవాలి?.. ఆర్థిక వ్యవస్థ సరైన వేగంతో నడిచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సైతం ఈ సర్వే హైలైట్ చేస్తుంది.ఆర్థిక సర్వేను బడ్జెట్‌కు ప్రధాన ఆధారమని చెబుతుంటారు. సామాన్యుల దృష్టిలో.. ఆర్థిక సర్వే ద్రవోల్బణం, నిరుద్యోగం, తదితర కీలక విషయాల గురించి సమాచారం అందిస్తుంది. పెట్టుబడులు, పొదుపు, ఖర్చుల విషయంలో ఆలోచన తీసుకువచ్చేలా చేస్తుంది. ఆర్థిక సర్వే పెట్టుబడిదారులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎక్కడ మంచి పెట్టుబడి అవకాశాలు ఉన్నయో అర్థం చేసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఆర్థిక సర్వేను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది మొత్తం ఆర్థిక వ్యవస్థ స్థితి గురించి గణనీయమైన డేటాను అందిస్తుంది. ప్రజాప్రతినిధులు, పెట్టుబడిదారులతో పాటు పౌరులు తదితర వాటాదారులందరూ రాబోయే సంవత్సరంలో ప్రభుత్వ ఆర్థిక వ్యూహం, లక్ష్యాలను అంచనా వేసేందుకు సహాయప డుతుంది.ఆర్థిక సర్వేను ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోకి వచ్చే ఆర్థిక వ్యవహారాల శాఖ తయారు చేస్తుంది. గత సంవత్సరంలో భారతదేశ ఆర్థిక స్థితిని క్షుణ్ణంగా పరిశీలించేందుకు ఈ సర్వే తయారు చేశారు. ముఖ్యమైన పరిశ్రమలు, వ్యవసాయం, సర్వీసెస్ గురించి డేటాను అందించడంతో పాటు ముఖ్యమైన ఆర్థిక ఇండికేటర్స్‌ను మూల్యాంకనం చేస్తుంది. ఆర్థిక సర్వే సాధారణంగా రెండు విభాగాలుగా తయారవుతుంది. తొలిభాగంలో ఆర్థిక ధోరణులు, ఆర్థిక అభివృద్ధి, రంగాల పరితీరుపై దృష్టి పెడుతుంది. రెండోది పేదరికం, ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణ ఆందోళనలు, వాణిజ్య సమతుల్యత, విదేశీ మారక నిల్వలు వంటి ఆర్థిక అంచనాలపై దృష్టి సారిస్తుంది.ఇక ఆర్థిక సర్వేను ప్రధాన ఆర్థిక సలహాదారు నాయకత్వంలో తయారవుతుంది. సీఈఏ, ఆర్థికవేత్తలు, విశ్లేషకుల బృందంతో కలిసి వివిధ విభాగాలు, పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థల నుంచి డేటాను సేకరించి వివరణాత్మక నివేదికను రూపొందిస్తుంది. నివేదిక తయారయ్యాక బడ్జెట్‌కు ఒక రోజు ముందు పార్లమెంట్‌లో ఈ ఆర్థిక సర్వేను ప్రవేశపెడుతారు. 1950-51 సంవత్సరంలో తొలిసారిగా ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. బడ్జెట్ రోజునే సభలో ప్రవేశపెట్టేవారు. 1964 నుంచి బడ్జెట్‌కు ముందురోజు సమర్పిస్తూ వచ్చారు.

# ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముందు ఈ సవాళ్లు..!

**న్యూఢిల్లీ:** వచ్చే ఆర్థిక సంవత్సర (2025-26) వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సర్వం సిద్ధమైంది. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ప్రవేశ పెడుతున్న ఎనిమిదో బడ్జెట్ ఇది. బడ్జెట్ రూపకల్పనలో ఆర్థికశాఖ కార్యదర్శి తుహిన్ కాంతా పాండేతోపాటు కీలక అధికారులు అవిశ్రాంతంగా పని చేశారు. రూ.50 లక్షల కోట్లపై చిలుకు విలువ గల బడ్జెట్‌ను సిద్ధం చేశారు. అయితే పతనం అవుతున్న ఆర్థిక వృద్ధిరేటు, అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం, వినియోగ డిమాండ్‌లో పెరుగుదల వంటి పలు సవాళ్లను ఈ బడ్జెట్ పరిష్కరించాల్సి ఉంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఆర్థిక వృద్ధిరేటు నాలుగేండ్ల కనిష్టం 6.4శాతానికి పడిపోతుందని అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ఆర్థిక వృద్ధి రేటు నెమ్మదిస్తుందన్న సందేహాలు ఉన్నాయి. 2019-20లో యావత్ ప్రపంచాన్ని చిన్నాభిన్నం చేసిన కరోనా మహమ్మారి



ప్రభావం తర్వాత అతి తక్కువ ఆర్థిక వృద్ధిరేటు నమోదు కావడం ఇదే తొలిసారి.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివిధ దశల్లో పలు సవాళ్ల నుంచి భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించారు. వినియోగం డిమాండ్‌లో మెరుగుదల, ఆర్థిక వృద్ధిరేట్ క్షీణత, భౌగోళిక రాజకీయ అనిశ్చతి, స్తంభించిన ప్రైవేట్ పెట్టుబడులు తదితర సమస్యల నుంచి ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించారు. ఈ నెలలో ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ జీవిత కాల గరిష్ఠం రూ.86.7లకు పతనమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) జీడీపీలో ద్రవ్యలోటు 4.5 శాతానికి దిగువకు తేవడం సర్కార్ లక్ష్యంగా ఉంది.కేంద్ర వార్షిక బడ్జెట్ 2025-26 రూపకల్పనలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రెవెన్యూ విభాగం కార్యదర్శి పాండే, ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజయ్ సేథ్, వ్యయాల కార్యదర్శి మనోజ్ గోవిల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపం) కార్యదర్శి అరుణిష్ చావ్లా, ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు, ప్రధాన ఆర్థిక సలహాదారు వీ అనంత నాగేశ్వరన్ చేయూతనిచ్చారు.

# హర్యానా సీఎం యమునా నీటిని తాగలేదు ఉమ్మేశారు

## : అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ:** హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగినట్లు నటించారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని ఆరోపించారు. దీనికి సంబంధించిన ఒక వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలోకి ప్రవహించే యమునా నదిలో విష పదార్థాలను హర్యానా కలుపుతోందని అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. హర్యానా నుంచి వచ్చే నీటిలో విషపూరిత అమోనియా ఉన్నట్లు తెలిపారు.కాగా, అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలను హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ ఖండించారు. బుధవారం ఢిల్లీ శివారు గ్రామంలో యమునా నదిలోని నీటిని దోసిళ్లలోకి తీసుకుని ఆయన తాగారు. అరవింద్ కేజ్రీవాల్ అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీ ప్రజలను భయందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు.మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ దీనిపై గురువారం స్పందించారు. హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగినట్లు నటించారని విమర్శించారు. నోటిలోని నీటిని తిరిగి యమునా నదిలోకి ఉమ్మేశారని ఆరోపించారు. అమోనియా కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని విమర్శించారు. 'తాము తాగలేని అదే విషపూరిత నీటిని ఢిల్లీ ప్రజలతో తాగించాలని వారు కోరుకుంటున్నారు. నేను ఎప్పటికీ ఇది జరుగనివ్వను' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను అందులో పోస్ట్ చేశారు.

# తిరుమలను దర్శించుకున్న మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు




**తిరుమల :** మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం దర్శనానికి వచ్చిన సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారి దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి, శాలువతో సన్మానించారు.ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళంతిరుపతికి చెందిన బ్లిస్ హోటల్స్ గ్రూప్ చైర్మన్ ఎం. సూర్యనారాయణ రెడ్డి దంపతులు టీటీడీ ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10,00,116 విరాళాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా చెక్‌ను టీటీడీ అదనపు ఈవోసిహెచ్ వెంకయ్య చౌదరి కి తిరుమలలోని అడిషనల్ ఈవో క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జి.భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.


# కుంభమేళాలో టీటీడీ ఉద్యోగి అదృశ్యం.. పోలీసులకు ఫిర్యాదు

**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో తిరుమల, తిరుపతి దేవస్థానానికి చెందిన ఉద్యోగి ఒకరు అదృశ్యమైన సంఘటన కలకలం సృష్టిస్తోంది. ఆలయ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు, టీటీడీ ఉద్యోగులు ఆయన ఆచూకీ కోసం గాలిస్తున్నారు.కుంభమేళాలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసింది.



ఇందుకుగాను టీటీడీకి చెందిన 2వందల మంది ఉద్యోగులను, సిబ్బందిని విధులకు అక్కడికి పంపించారు. కుంభమేళా ప్రారంభం నాటి నుంచి అక్కడే ఉన్న ఉద్యోగుల్లో దీవేటి సుబ్రహ్మణ్యం అనే ఉద్యోగి బుధవారం నుంచి కనిపించకుండా పోయాడు.దీంతో స్థానిక పోలీసులకు, టీటీడీ ఈవోకు ఉద్యోగులు సమాచారం అందించారు. నిన్నటి నుంచి ఉద్యోగి సుబ్రహ్మణ్యం కోసం కుంభమేళాలో గాలింపు మొదలు పెట్టారు. ఉద్యోగి ఆచూకి కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని టీటీడీ అధికారులు వెల్లడించారు.

# ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ డీఎన్‌ఏ లోనే ఉంది : మేడే రాజీవ్ సాగర్



**హైదరాబాద్ :** నమ్మించి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ డీఎన్‌ఏ లోనే ఉందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ అన్నారు. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసి 420 రోజులు అవుతున్న సందర్భంగా లంగర్ హౌజ్‌లోని గాంధీజీ విగ్రహానికి చెవిలో పువ్వులు పెట్టుకుని మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాల్ రాజ్ యాదవ్‌తో కలిసి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ సాగర్ మాట్లాడుతూ.. 420 హామీలను నేరవేర్చని కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ కేటీఆర్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నేరవేరని హామీలను ఇచ్చి మోసం చేసిందన్నారు. నమ్మి నానబోస్తే పుచ్చి పురుగులైనట్లు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేస్తే పట్టించుకోవడం మానేసిందన్నారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా ఇలా ప్రతి విషయంలో నాన్చివేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. క్యాబినెట్‌లోని సీఎం, మంత్రులు చెప్పే మాటలు ఒకరికి ఒకరికీ సంబంధం ఉండవన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ల అధికారిక ట్విటర్ అకౌంట్‌లో ఫాంహౌజ్ పాలన కావాలా? ప్రజా పాలన కావాలా అని పోల్ పెడితే యావత్ ప్రజలు కేసీఆర్ పాలనే కావాలన్నారు. సోషల్ మీడియాలో ఇంత వ్యతిరేకత ఉంటే క్షేత్రస్థాయిలో మరింత వ్యతిరేకత కనిపిస్తుందన్నారు.సర్కార్ ను ప్రశ్నిస్తే అరెస్టులు,

కేసుల పేరుతో వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో లక్షా 27 వేల కోట్ల అప్పు చేసి ఒక్క నూతన ప్రాజెక్టు ప్రారంబించలేదన్నారు. కమీషన్లు తీసుకుంటూ అప్పులు తెచ్చి కాంట్రాక్టర్ల జేబులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ సింగ్, శ్రీధర్ సాగర్, కృష్ణ దాస్, చంద్రకాంత్, మసూద్, సంతోష్, అంబటి శ్రీనివాస్, రాములు, జగదీష్ యాదవ్, గోవింద్ సింగ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధం.. తొలి చిత్రానికి సంతకం చేసిన మోనాలిసా

**ప్రయాగ్‌రాజ్:** ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ పేరే మార్మోగిపోతోంది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి రాత్రికి రాత్రే సెన్సేషన్‌గా మారిపోయిన విషయం తెలిసిందే. ఏకంగా బాలీవుడ్ చిత్రంలో నటించే ఆఫర్ వచ్చింది. తాజాగా ఆమె తన తొలి చిత్రానికి సంతకం



చేసింది.'ది డైరీ ఆఫ్ మణిపూర్' చిత్రంలో ఆమెకు ఛాన్స్ ఇవ్వనున్నట్లు దర్శకుడు సనోజ్ మిశ్రా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన స్వయంగా మోనాలిసా ఇంటికి వెళ్లారు. తాను ఆఫర్ చేసిన చిత్రంలో నటించేందుకు ఆమె నుంచి అంగీకార పత్రంలో సంతకం తీసుకున్నారు. ఇక చిత్రీకరణకు ముందు ముంబైలో మోనాలిసాకు యాక్టింగ్ నేర్పించనున్నారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

## • స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీ స్థానిక సంస్థ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓ లు, ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి



బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు



చేసుకునే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం జనవరి 29న మృతి చెందిన అంతర్గాం ఎంపీడీవో అలీముద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కలెక్టర్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్, హౌసింగ్ ఈ ఈ రాజేశ్వర్, ఎన్నికల నోడల్ అధికారులు, డి ఎల్ పి ఓ లు, ఎంపీడీవో లు మరియు ఎంపీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అహింసా మార్గంలో విదేశీయుల పాలన నుంచి విముక్తి కల్పించిన మహానుభావుడు మహాత్మాగాంధీ

## - ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి జనవరి 30 (ది క్రైమ్ న్యూస్):** అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్ని అయినా చేదించవచ్చు అని నిరూపించి ఆంగ్లేయుల చేర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరట ఒరవడిని నేర్పించిన మహానీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని జనసేన పార్టీ నాయకుడు, కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కే.పి.హెచ్.బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహాత్ముని మార్గం యువకులకు ఆదర్శనీయమని అహింసా మార్గంలో పరదేశీయుల పాలన నుంచి ముక్తి కలిగించిన మహనీయుడు అని , సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛను అందించిన వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని అన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్, కొల్లా శంకర్, పసుపులేటి ప్రసాద్, కలిగినిడి ప్రసాద్, సలాధి శంకర్, దాసరి వెంకట్, పోలిబోయిన శ్రీనివాస్, పాదం సూర్య, మండల రమేష్, ఆవుల రంగబాబు, నామన రాజు, పులగం సుబ్బు, రాము, శ్రీనివాస్ రావు, వీర మహిళలు అల్లంశెట్టి భాగ్యలక్ష్మి, జి.స్వప్న పాల్గొన్నారు.

# 9వ డివిజన్ ఆటోనగర్‌లో రహదారిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి...

## - మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు

**కరీంనగర్ టౌన్, జనవరి30(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ ఆటోనగర్‌లో రహదారిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాంపూర్ బిజెపి నేత మాసం గణేష్, స్థానిక ప్రజలు కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. కొన్నిళ్లుగా ఆటోనగర్కు వెళ్లడానికి స్థానిక ప్రజలు ఉపయోగిస్తున్న రహదారిని మూసి వేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఈ విషయంపై లోగడ 12రోజుల క్రితం విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్తే టౌన్ ప్లానింగ్ అధికారులను పంపి రహదారిని యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కానీ రహదారి స్థలం వద్ద అడ్డుగా అక్రమ కట్టడం కోసం ఆ ప్రాంతంలో వేసిన ఇసుక సిమెంట్ బ్రిక్స్ తో ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని, అందుకే రహదారి కి అడ్డుగా ఉన్న నిర్మాణ సామాగ్రిని తొలగించడానికి చర్యలు తీసుకొని, యధావిధిగా రహదారిని కొనసాగించే చర్యలు చేపట్టాలని కమిషనర్‌కి వారు విజ్ఞప్తి చేశారు. అలాగే రహదారిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాసం గణేష్ ఈ సందర్భంగా కోరారు.

# బిజెపి ప్రభుత్వంలో దళితులకు ఆత్మగౌరవం పెరిగింది

## - మందక్రిష్ణకు పద్మశ్రీ గర్వకారణం

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దేశ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దళితలు ఆత్మగౌరవం పెరిగిందని ఎమ్మార్పిఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడంతో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయ్కులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో పద్మశ్రీ అవార్డుల ప్రకటనలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందని అన్నారు. 30యేళ్ళుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మందక్రిష్ణకు పద్మశ్రీ ప్రకటించిన భారతీయ జనతా పార్టీకి, ప్రధాని నరేంద్రమోదీకి కొత్తపల్లి గ్రామశాఖ పక్షానా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగు రాజయ్య, పల్లె విజయ్ కుమార్, ఇజ్రాయిల్, కొండయ్య, హనుమయ్య, కనుకయ్య, శివశంకర్, రాజేందర్, కనుగొన్న సదానందం, పేరుక సంతోష్, స్వామి, లక్ష్మణ్, అరవింద్, ముఖ్య అతిథి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పల్లె సదానందం పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య అమరులకు ఘన నివాళి

## - అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దేశ స్వాతంత్ర్యం సాధన కోసం పోరాడిన సమరయోధులు, అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించినట్లు అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమరుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జనవరి 30న అమరుల దినోత్సవం గా నిర్వహిస్తున్నామని, మన దేశ స్వాతంత్రం కోసం విరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన అనేక మంది అమర వీరులను స్మరిస్తూ 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెంట్ బండి ప్రకాష్, ఎడి మైన్స్ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డివైఎస్ ఓ సురేష్ , డివిహెచ్ ఓ శంకర్, బీసీ వెల్ఫేర్ అధికారి రి రంగారెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వాహన పన్నును చెల్లించాలి

## - జిల్లా రవాణా అధికారి పి. రంగారావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని వాహనదారులందరూ సకాలంలో వాహన పన్ను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి పి. రంగారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు వాహన పన్నును సకాలంలో రవాణా శాఖకు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో సుమారు 3 వేల 120 వాహనాలు వాహన పన్ను చెల్లించకుండా తిరుగుతున్నాయని తెలిపారు. వాహన పన్నులు సకాలంలో చెల్లించని యెడల వాహన తనిఖీలలో భాగంగా పట్టుకుంటే చెల్లించాల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50 శాతం, రెండవ నెల 100 శాతం, మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేయబడుతుందని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు ప్రకటనలో పేర్కొన్నారు.

# మహాత్ముని అడుగుజాడల్లో యువత నడవాలి

## - అహింసా మార్గంలో స్వాతంత్రం తెచ్చిన గాంధీ ప్రపంచానికే ఆదర్శం: బండి రమేష్




**కూకట్ పల్లి జనవరి 30 (ది క్రైమ్ న్యూస్):** శాంతి అహింసలనే ఆయుధాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ మొత్తం భారతదేశానికే జాతిపితగా మారారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్ముడి ఫోటోకు బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ పాత్ర మరువలేనిది అన్నారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీ.సీ సెల్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



## విషాదంలోనూ రాజకీయాలేనా ..?

సనాతనధర్మం...కుంభమేళ పర్వంలో స్పష్టంగా గోచరిస్తోంది. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కుంభమేళా కోసం యూపి ప్రభుత్వం గత రెండేళ్లుగా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. దీంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా సిఎం యోగి ఆదిత్యనాథ్ జాగ్రత్తలు తీసుకున్నారు. కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరించే స్థలం కాబట్టి పలు జాగ్రత్తలు అవసర మయ్యాయి. కానీమౌని అమవాస్యవేళ పుణ్యస్నానమాచ రించడం అద్భుతం..అంటూ భక్తకోటి ప్రయాగ్ రాజ్‌కు క్యూకట్టింది. ఇప్పటికే అక్కడ ఇసుకేస్తే రాలనంత జనం. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్. బుధవారం మౌని అమవాస్య సందర్భంగా 10కోట్లమంది భక్తులు వస్తారని అంచనా వేసి మరీ ఏర్పాట్లు చేశారు. కానీ ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా..ప్రజలు మాత్రం క్మశిక్షణ అలవర్చుకోలేక పోతున్నారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారు జామున పరిస్థితి తొక్కిసలాటకు దారితీసింది. జరగరాని అపచారం జరిగింది. ప్రశాంతంగా సాగుతున్న కుంభమేళా మహావిషాదం నింపింది. కనీసం 30 మంది మరణించారని, మరో 50 మంది క్షతగాత్రులు అయ్యారని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఘటన విషాదకరం. వారి కుటుంబాల కు తీరని లోటు. అలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ సహా సమాజ్‌వాదీ పార్టీ రాజకీయాలు చేయడం దారుణం. కుంభమేళాలో విఐపి సంస్కృతి వల్లనే ప్రమాదం జరిగిందని రాహుల్ గాందీ, మల్లికార్జున ఖర్గేలు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్య మంటూ గగ్గోలు పెట్టారు. కుంభమేళాలోమునిగినా మోడీ, అమిత్ షాలు నరకానికి పోతారని ఖర్గే శాపనార్థాలు పెట్టారు. యోగి రాజీనామా చేయాలని యూపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఏర్పాట్లు సక్రమంగా లేవని నిందించారు. ఇలా ఎంతగా రాజకీయం చేయాలో అంతా చేశారు. నిజంగానే ఇక్కడ కించిత్ కూడా లోపం లేదు. ఏర్పాట్లలో పొరపాట్లు లేవు. ప్రజల తొందరపాటు కారణంగా, గందరగోళం కారణంగా దుర్ఘటన జరిగింది. ఆ తరవాత అంతా సద్దు మణిగింది. దాదాపు మూడున్నర కోట్ల మంది ఒక్కరోజే పుణ్యస్నానాలు చేసినట్లుగా చెబుతు న్నారు. ఇంత పెద్ద మహాజాతరలో జరిగిన ఘటనను కూడా రాజకీయం చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది. యూపి సిఎం రాజీనామా చేయాలనడం అజ్ఞానం తప్ప మరోటి కాదు. జాతరలు, కుంభ మేళాలు, సముద్ర స్నానాల సమయంలో సంయమనంతో సాగాల్సి ఉన్నా అలా జరగలేదు. కోట్లాది మంది వస్తారని తెలిసీ..ప్రజలు ఉరుకులు పరుగులు తీయడంతో జరగరాని దుర్ఘటన జరిగింది. ప్రయాగరాజ్ మౌని అమవాస్య వేళ జనమహాసంద్రంగా మారింది. నిజానికి మంగళ వారం మధ్యాహ్ననాని కే 2.39కోట్లమంది ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నట్లు సమాచరం వచ్చింది.. మామూలుగా రోజుకు కోటిమంది వస్తేనే త్రివేణి సంగమ ప్రాంతం కిటకిటలాడుతూ ఉంటుంది. అలాంటిది ఒక్కరోజే 2కోట్ల 39లక్షలమంది రావడంతో..ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే అన్నిదారులు కిటకిటలాడాయి. ఇంత భారీగా భక్తులు క్యూకట్టడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఇక భక్తులు రైల్వేస్టేషన్, బస్టాండ్,.. ఇలా పలుమార్గాల్లోనుంచి త్రివేణి సంగమం చేరు కోవాలంటే 10నుంచి 12కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడిరదంటే ఎంతగా జనం వచ్చారో అర్థం చేసుకోవచ్చు. జనవరి 13న ప్రారంభమైన ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్..మొదటి రోజునుంచే బారీ భక్తజనం పోటెత్తింది. తొలిరోజే పౌష్ పూర్ణిమ కావడంతో మొత్తం 1 కోటి 65 లక్షల మంది స్నానాలు చేసినట్లు లెక్కలు వచ్చాయి. అలా ఇప్పటివరకు దాదాపు 17కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు లెక్కలు చెబుతున్నాయి. డిజిటల్ కెమెరాల ద్వారా కౌంటింగ్ కొంచెం తేలికైంది. యూపీ ప్రభుత్వం ఈ ఏడాది నగరవ్యాప్తంగా 2700 కెమెరాలను ఏర్పాటు చేసింది. వీటిలో 1800 కెమెరాలను జాతర ప్రాంతంలో ఏర్పాటు చేశారు. 1100 పర్మినెంట్ కెమెరాలు కాగా, మిగిలిన700 తాత్కాలిక కెమెరాలు. 270 కంటే ఎక్కువ కెమెరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఇన్‌స్టాల్ చేశారు. లెక్కింపు పక్రియ ఎలా ఉంటుందంటే..ఓవ్యక్తి కమెరా సర్కిల్‌లోకి రాగానే ఆటోమేటిక్‌గా కౌంట్ చేయబడతాడు. ఏఐ కెమెరాలు ప్రతి నిమిషా నికి డేటా అప్‌డేట్ చేస్తూ ఉంటాయి. మొత్తం మూడు విధాలుగా ఈలెక్కింపు పక్రియ ఉంటుంది. ప్రయాగ్‌రాజ్ చేరుకునేందుకు 7ప్రధాన మార్గాలు ఉన్నాయి. అక్కడి నుంచి త్రివేణి సంగమానికి చేరుకునేందుకు మొత్తం 12 మార్గాలను ఏర్పాటు చేశారు. ఈసారి క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ యాప్‌ను యూపీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. డ్యూటీ చార్ట్‌లు, రూట్ ప్లానింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పాంటూన్ బ్రిడ్జ్ ఏర్పాట్లతో పాటు క్రౌడ్ కంట్రోల్ ప్లాన్‌లు వంటివన్నీ ఉన్నాయి. బుధవారం మౌని అమవాస్య కావడంతో దాదాపు 8 నుంచి 10కోట్ల మంది భక్తజనం వస్తారని అంచనా. అందుకు తగ్గట్టుగానే భారీ బందోబస్తు, వసతి సౌతర్యాలను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిరంతరంగా అందుబాటులో ఉండేలా భద్రతా బలగాలను మోహరించి..ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా పూర్తి భద్రత ఏర్పాట్లును పక డ్బందీగా చేసింది. మౌని అమవాస్యలో స్నానమాచరిస్తే పాపాలన్నీ హరిస్తాయని భక్తుల నమ్మకం. అందుకే అఘోరాలు, సామాన్యులు, నాగ సాధువులు, ఇతర సాధువులు ప్రయాగ్‌రాజ్ వెళ్లి స్నానమాచ రిస్తారు. ఈ శుభ ముహూర్తంలో పుణ్యస్నానం ఆచరించాలని చాలా మంది ఆసక్తిగా ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఈ పవిత్రమైన రోజున గంగా స్నానం చేస్తే ఎంతో పుణ్యం దక్కు తుందని భక్తుల నమ్మకం. మౌని అమావాస్య రోజు మౌన వ్రతం పాటించే సంప్రదాయం ఉంది. సాధకులు ఈ రోజున మౌనంగా ఉపవాసం పాటిస్తారు. ఇది ప్రధానంగా స్వీయ నియంత్రణతో పాటు మానసిక ప్రశాంతత కోసం చేస్తారు. ఈ ఉపవాసాన్ని రుషులు, సాధువులు కూడా ఆచరి స్తారు. ఎందుకంటే మౌనంగా ఉండటం వల్ల మనస్సును నియంత్రించడంతో పాటు ధ్యానంలో ఏకాగ్రత వస్తుంది. మౌని అమావాస్య ఉపవాసం కేవలం మతపరమైన ఆచారం మాత్రమే కాదు, స్వీయ నియంత్రణ, ధ్యానం ద్వారా మానసిక, ఆధ్యాత్మిక శాంతిని పొందే అవకాశాన్ని కూడా అందిస్తుంది. అంతటి ప్రాముఖ్యం ఉంది కాబట్టే భక్తులు మౌని అమవాస్యలో త్రివేణిసంగమంలో స్నానమాచరించేందుకు ప్రయాగ్‌రాజ్‌కు కోట్లాదిగా తరలివచ్చారు. ఈ క్రమంలో జరిగిన తొక్కి సలాట మహా విషాదాన్ని నింపింది.

### తొక్కిసలాట ఘటనతో
# ప్రభుత్వం అప్రమత్తం



### కుంభమేళాలల్లో పలు మార్పులకు శ్రీకారం
### మరింత పకడ్బందీగా భద్రతా చర్యలు

ప్రపంచంలో అతిపెద్ద మత సంస్కృతి పండుగ అయిన మహా కుంభమేళా 2025 ఉత్సవం ఈసారి కీలక మార్పులతో జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న ఈ మహా కుంభమేళాలో భక్తుల రద్దీ, రవాణా వ్యవస్థ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో యూపి ప్రభుత్వం మరింత పక్కాగా ఏర్పాట్లు చేసింది. అందుకు అనుగుణంగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఇవి ఉత్సవం సక్రమంగా నిర్వహించేందుకు తోడ్పడనున్నాయి. ఈ మార్పులు భక్తులు సురక్షితంగా ఆయా ప్రాంతాలను చేరుకోవడానికి సహాయపడతాయి. ఈ మహా కుంభమేళాలో ముమ్మందు మళ్లీ విషాదాలు జరక్కుండా ఇంలాంటి కీలక మార్పులు తీసుకున్నారు. ఈ సారి భక్తుల రద్దీని నియంత్రించడానికి, ముఖ్యంగా ప్రధాన ఘాట్ల దగ్గర ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటోంది. ప్రతి గంటకు ఒక సెట్ కొంతమంది భక్తులను మాత్రమే అనుమతించడం ద్వారా రద్దీని కంట్రోల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ముఖ్యమైన ఘాట్ల వద్ద రద్దీని తగ్గించడం, భక్తులకు బాగా ప్రాధాన్యత ఇవ్వడం, వృద్ధులు, వికలాంగులు, మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు ఈ చర్యలు తీసుకోబడినట్లు ప్రభుత్వం తెలిపింది. మహా కుంభమేళా ప్రాంతంలో పర్యటించే భక్తుల రవాణాను బాగా కంట్రోల్ చేయడం కోసం ఫిబ్రవరి 4 వరకు 'నో వెహికల్ జోన్' అమలు చేయాలని నిర్ణయించారు. అంటే భక్తులు ప్రదేశంలో అడుగు పెట్టే ముందు తమ వాహనాలను ఆయా ప్రాంతాలలో మాత్రమే పార్క్ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వీలైనంత వరకు అందరికీ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. దీని ద్వారా ట్రాఫిక్ జామ్, రద్దీని తగ్గించేందుకు అవకాశం ఉంటుంది.ఈసారి మహా కుంభమేళాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించారు. ప్రత్యేకంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు ఆ ప్రాంతంలో ప్రవేశించకుండా ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో భక్తులు ఆన్‌లైన్‌లో ముందుగా తమ వాహనాన్ని నమోదు చేసుకుని మాత్రమే పర్యటనకు రావాల్సి ఉంటుంది. ఈ చర్యకు అనుగుణంగా, వాహనాల సంఖ్యను కూడా నియంత్రించేందుకు ఇది సహాయపడుతుంది. భక్తుల రవాణా సరళతను పెంచేందుకు, ప్రయాగ్ రాజ్ నగరంలో వన్ వే రూట్ వ్యవస్థ అమలు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమైన ప్రాంతాలకు, ఘాట్ల దగ్గరకు వెళ్లే దారులను ఒకవైపుగా మార్చి, మరో వైపు నుంచి రాకపోకలను పూర్తిగా వేరే రూట్లతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విధంగా భక్తుల రవాణా మరింత సురక్షితంగా, సమర్థవంతంగా ఉండాలని ప్రభుత్వం ఆశిస్తోంది. మహా కుంభమేళాలో ఇతర సంవత్సరాల్లో వీఐపీ పాస్‌లు ఇచ్చి, ముఖ్య అతిథులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుండగా, ఈసారి యూపీ ప్రభుత్వం ఒక సంచలనం నిర్ణయం తీసుకుంది. 'వీఐపీ పాస్‌లు' ఇకపై ఇవ్వడం లేదని ప్రకటించారు. ఈ విధానం ద్వారా వీఐపీలు, సర్వసాధారణ భక్తులకు సమానమైన అవకాశం కల్పించబడుతుంది. ఈ నిర్ణయం వల్ల ప్రజల మధ్య అసమానతలు తగ్గిపోతాయని ప్రభుత్వం భావిస్తుంది. అంతేకాక ఇందులో వీఐపీ పాస్‌ల ద్వారా ఏర్పడే అనవసరమైన రద్దీని కూడా తొలగించాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రతీ సంవత్సరం కోట్లాది మంది భక్తులు కుంభమేళాలో పాల్గొంటూ తమ ఆధ్యాత్మిక

### గద్దర్ విమర్శిస్తే
## సహించేది లేదు :
### - ఉద్యమకారుల జేఏసీ

హైదరాబాద్ :

గద్దర్ ఒక వ్యక్తి కాదు సమూహశక్తి అని ఆయనను విమర్శిస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డిలు అన్నారు. చిక్కడపల్లి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ సంగ్రామభేరి, వేలాది ప్రజలను మేల్కొల్పిన అంబేద్కర్ వాది, అడవి బిడ్డలు, కార్మిక, కర్షక వర్గాలు, బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడిన గద్దర్ లాంటి మహనీయులకు పద్మ అవార్డు చాలా చిన్నదన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలతో మూఢనమ్మకాలతో దేశాన్ని పాలించాలనిచూస్తున్నారని మండిపడ్డారు. దళితులను, ఆదివాసీలను అణిచివేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే గద్దర్‌కు పద్మ అవార్డు తిరస్కరించారని మండిపడ్డారు. రాజ్యాంగపరిధిలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మ అవార్డులు వీరికివ్వాలని తీర్మానం చేసి కొన్ని పేర్లు కేంద్రానికి పంపిస్తే దళితులను, గద్దర్, గోరటివెంకన్న, అందెశ్రీ, గిరిజనులకై జీవితం ధారబోసిన జయధీర్ తిరుమలరావులకు అవార్డులు తిరస్కరించారన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యాడు. ఆయన ఏ పోరాటాలూ చేయలేదని ఎవరి బతుకులు కూడా మార్చలేదని ఆయనకు ఉన్న అర్హత ఒక్క నోటి దూల మాత్రమేనని కేంద్రప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు గంటి చంద్రుడు, జగన్, చంద్రన్నప్రసాద్, సురేషబాబు, రాజయ్య, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు. గద్దర్ లలితకళల సమగ్రస్వరూపం అని వెంకటేశ్వరయూనివర్శిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఎందరో మహానుభావుల మధురస్మృతుల పరంపరలో భాగంగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ గద్దర్ పాట రాసి నాట్యం చేస్తూ పాడే తీరు శిల్పంలా ఉంటుందన్నారు. మానవీయ సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రేమతత్వం ఆయనలో ఉందన్నారు. తాను అనంతపురంలో కళాశాలలో ఉపన్యాసకుడిగా ఉన్న సమయంలో గద్దర్ రచనలను పాఠ్యాంశాలుగా బోధించానని గుర్తుచేశారు. అధ్యక్షత వహించిన జనార్దనమూర్తి మాట్లాడుతూ గద్దర్ గానసభకు పలుమార్లు వచ్చారని ఆయన పాటలో ఉత్తేజం పాటలో ఆప్యాయత వ్యక్తం అవుతాయన్నారు. కాంగ్రెస్ నేత ఉప్పల శ్రీనివాసగుప్తా మాట్లాడుతూ హృదయాన్ని తాకేలా గద్దర్ పాటరాస్తారని పాడుతారన్నారు. సంఘసేవకులు భవానిశ్రీనివాస్, సుధాకర్, ప్రభాకర్, వెంకటేష్, రామ్‌రెడ్డి మాట్లాడుతూ గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వబోమని ప్రకటిండాన్ని ఖండిస్తూ మాట్లాడారు.

### జీబ్రాల జాతి
## అంతరించిపోతున్నదా !

**(31 జనవరి "అంతర్జాతీయ జీబ్రాల దినం" సందర్భంగా)**



జీవజాతుల్లో ప్రతి జీవికి ఒక ప్రాధాన్యం ఉంటుంది. జీవ వైవిధ్య పరిరక్షణలో అన్ని జీవులు తమ తమ పాత్రను నిర్వహిస్తాయి. భూగోళంపై 8 మిలియన్లకు పైగా వృక్షజంతు జీవరాసులు ఉండవచ్చని, వాటిలో దాదాపు 2 మిలియన్లను జీవరాశులను శాస్త్రజ్ఞులు గుర్తించారని తెలుస్తున్నది. జంతుశాస్త్ర జాబితాలో ఉన్న అత్యల్ప సూక్ష్మజీవుల నుంచి అతి పెద్ద బ్లూ వేల్ వరకు అన్ని జంతువులకు ఒక్కో ప్రత్యేకత ఉన్నది. మానవ తప్పిదాలతో ఈ జీవుల మనుగడకు వందల ఏండ్లు విఘాతం కలిగితే వాటి సంఖ్య క్రమంగా తగ్గుతూ చివరకు అంతరించి పోయిన జంతువుల జాబితాలోకి చేరతాయి. ఇలా ఇప్పటి వరకు అంతరించి పోయిన జీవుల సంఖ్య వేలల్లో ఉండవచ్చని, నేటికీ దాదాపు 905 జీవులు అంతరించిపోవడం జరిగిందని రుజువు చేయబడింది. మరి కొన్ని అరుదైన జీవజాతులు అంతరించడానికి ఎంతో సమయం పట్టదని కూడా హెచ్చరిస్తున్నారు. జీవజాతులు అంతరిస్తూ పోతే, జీవ వైవిధ్యం దెబ్బతిని చివరికి మనిషి మనుగడ కూడా ప్రశ్నార్థకంగా కావడంతో పాటు, మనిషి జాతి కూడా అంతరించే అవకాశాలు లేకపోలేదు. ఆఫ్రికా దేశాల్లో కనిపించే ఒక ప్రత్యేక జంతువులుగా జీబ్రాలకు పేరుంది. నేటి ఆధునిక మానవుడి అతి తెలివితో జీబ్రాల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతున్నట్లు, ఒక రకమైన జీబ్రాలు అంతరించే దుస్థితికి చేరాయని జంతు ప్రేమికులు, శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు.

ఆఫ్రికా దేశాల్లో కనిపించే విలక్షణ జీబ్రాలు:

రోడ్ల వెంట జీబ్రా క్రాసింగ్స్ ఉండడం మనం చూసాం. జీబ్రా జాతులను కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ప్రతి ఏట 31 జనవరి రోజున "అంతర్జాతీయ జీబ్రాల దినం" పాటించుట జరుగుతున్నది. అంతర్జాతీయ జీబ్రాల దినం–2025 ఇతివృత్తంగా "ఏ ఫ్యూచర్ విత్ స్ట్రైప్స్" (చారలతో భవిష్యత్తు) అనబడే అంశాన్ని తీసుకున్నారు. భూగోళంపై ఉన్న విలక్షణ జంతువులుగా జీబ్రాలను గుర్తించారు. నలుపు, తెలుపు చారతో ప్రత్యేకంగా కనిపించే జీబ్రాలు గడ్డిని మేస్తూ అటవీ పర్వత ప్రాంతాల్లో నివసిస్తుంటాయి. కెన్యా, నమీబియా, అంగోలా, దక్షిణ ఆఫ్రికా దేశాల్లో కనిపించే జీబ్రాల సంఖ్య మానవ తప్పిదాలతో క్రమంగా తగ్గుతున్నట్లు గమనించారు. మానవ ప్రమేయంతో జీబ్రాల నివాస ప్రాంతాలను అక్రమించడం, మాంసం/చర్మం కోసం వేట చేయడం, జంతువుల మధ్య మనుగడ పోటీ పెరగడం, జీబ్రాల సంచరించే దారులను మూసి వేయడం, కొన్ని ప్రాంతాల్లో యుద్ధ వాతావరణాలు నెలకొనడం, అవగాహన లోపం లాంటి కారణాలతో వాటి సంఖ్య తరుగుతోంది. ఇప్పటికే 'ఖ్వగ్గా' అనబడే జీబ్రా జాతి 19వ శతాబ్దంలోనే అంతరించింది. నేడు మైదాన ప్రాంత, పర్వత ప్రాంత, గ్రేవీ అనే మూడు రకాల జీబ్రా జాతులు కనిపిస్తున్నాయి. వీటిలో పెద్దగా కనిపించే గ్రేవీ జాతి జీబ్రాలు అంతరించే అంచున ఉన్నట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి.

జీబ్రాల ప్రత్యేక లక్షణాలు:

నలుపు, తెలుపు చారలు కలిగిన జీబ్రాలు విలక్షణంగా కనిపిస్తూ తమ ప్రత్యేకతలను ప్రదర్శిస్తాయి. ఒక్కో జీబ్రా చారలు ఒక్కో రకంగా మానవ హస్త రేఖల వలె ఉండడం విశేషం. ఈ చారల సహాయంతోనే అడవిల్లో తమ వెంటపడే సింహాలు, హైనాలు లాంటి మాంసాహార జంతువులకు కనబడకుండా తప్పించుకోగలుగుతున్నాయి. జీబ్రాలు గంటకు 65 కిమీ దూరం ప్రయాణించగలవు. ఇవి అటవీ ప్రాంతాల్లో గుంపులుగా జీవిస్తూ, గడ్డిని తింటూ విత్తనాలను ఇతర ప్రాంతాలకు వెదజల్లుతూ జీవ వ్యవస్థ ఆరోగ్యానికి దోహదపడుతున్నాయి.

అంతర్జాతీయ జీబ్రాల దినం వేదికగా జీబ్రాల సంరక్షణ చర్యలు, వాటి ప్రాధాన్యం, జీవ వైవిధ్య అవసరాన్ని వివరించడం, జీబ్రా చారలు కలిగిన వస్త్రాలు ధరించడం, వేటల నిషేధ చట్టాలను పటిష్టంగా అమలు పరచడం, విద్యాలయాల్లో పోటీల నిర్వహణ, సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం సముచితంగా ఉంటుంది. జీబ్రా జాతుల మనుగడ కొనసాగే విధంగా ప్రపంచ మానవాళి కృషి చేయాలని కోరుకుందాం.

# ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు

### ఇంటర్నెట్‌కు అనుసంధానిస్తున్నట్లు అనుమానం
### ఇజ్రాయిల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ వెల్లడి

**న్యూఢిల్లీ, నినాదం:**

చైనాకు చెందిన ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు కొనసాగుతోంది. చాట్‌జిపిటి ని మించి దూకుడు కనిపిస్తోంది. దీంతో ప్రపంచం షేక్ అవుతోంది. చైనా టెక్నాలజీకి ప్రపంచ టెక్కీలంతా ఆశ్చర్యపోతున్నారు. అభినందిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్1 మోడల్ విడుదలతో మొత్తం ఇండస్ట్రీనే షేక్ చేస్తోంది. ఈనేపథ్యంలోనే ఆ సంస్థకు సంబంధించిన కీలక విషయాలను ఇజ్రాయెల్ కు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ పేర్కొంది. డీప్‌సీక్ చాలా సున్నితమైన డేటాను ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరుస్తున్నట్లు గుర్తించామని విజ్ తెలిపింది. 'దాదాపు ఒక మిలియన్‌కు పైగా లైన్ల డేటాను డీప్‌సీక్ సురక్షితంగా స్టోర్ చేయకపోవడంతో ఆ సమాచారం బయటకు వచ్చింది. వాటిలో డిజిటల్ సాఫ్ట్‌వేర్ కీస్, యూజర్ల చాట్ లాగ్స్ సైతం ఉన్నాయి. ఆ సంస్థ నుంచి చాలా సున్నితమైన డేటా ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరిన విషయాన్ని గుర్తించాం' అని విజ్ బుధవారం తన బ్లాగ్ పోస్టులో పేర్కొంది. ఈ విషయంపై తన సంస్థ వారిని అప్రమత్తం చేసిన గంటలోనే డీప్‌సీక్ డేటాను భద్రపరిచిందని విజ్ సహ వ్యవస్థాపకులు అమీ లుత్వాక్ తెలిపారు. అంతేకాక.. ఇది కనుగొనడం చాలా సులభతరమన్నారు. ఇక, విజ్ సంస్థ పేర్కొన్న విషయాలపై డీప్‌సీక్ ఇప్పటివరకు స్పందించలేదు. చైనాలోని హాంగ్జౌకు చెందిన ఏఐ రీసెర్చ్ సంస్థ డీప్‌సీక్. చైనాలోని ప్రముఖ యూనివర్సిటీల నుంచి గ్రాడ్యుయేట్లతో ఓ బృందాన్ని ఏర్పాటుచేసుకున్న ఈ సంస్థ.. తాజాగా ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడం విశేషం. దీన్ని వాడినవారు ఇతర ఏఐ మోడళ్లను కంపేర్ చేస్తూ.. మెరుగైన పనితీరు కనబరుస్తోందంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో డీప్‌సీక్ ఒక్కసారిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్‌లో ఇప్పటికే అగ్రస్థానంలోకి చేరిన ఈ యాప్.. గూగుల్ ప్లేస్టోర్‌లోనూ నంబర్.1 స్థానంలో నిలిచింది. అమెరికాలోనే కాకుండా దాదాపు 51 దేశాల్లో డీప్‌సీక్ ప్లే స్టోర్‌లో అగ్రస్థానంలో ఉందని యాప్‌ఫిగర్స్ సంస్థ చెబుతోంది.

# విద్యార్థి వీసాలపై ట్రంప్ దృష్టి

### గడువు ముగిసిన వారి జాబితా సిద్ధం
### 7వేలమంది భారతీయ విద్యార్థులు ఉన్నట్లు గుర్తింపు

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తాడో తెలియడం లేదు. ఒక్కో నిర్ణయంతో బాధితులు వణుకుతున్నారు. తాజాగా విద్యార్థి వీసాల గడువు ముగిసినా అమెరికాలోనే అక్రమంగా ఉంటున్నవారిపై ఇప్పుడా దేశం దృష్టిపెట్టింది. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది. ఈసందర్భంగా చట్టసభ సభ్యులు పలు సూచనలు చేశారు. 2023లో వీసా గడువు ముగిసినా.. 7,000 మంది భారతీయ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు చాలాకాలం అమెరికాలోనే ఉండిపోయారని సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్‌కు చెందిన జెస్సీకా ఎం.వాఘన్ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కనీసం 32 దేశాలకు చెందిన విద్యార్థులు, స్టూడెంట్ ఎక్స్ఛేంజి విజిటర్లలో 20శాతానికి పైగా వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని పేర్కొన్నారు. ఎఫ్, ఎం కేటగిరీల్లో వీసాలు పొందినవారే అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అమెరికా స్కూల్స్, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకొనేందుకు ఎఫ్–1 వీసాలు జారీ చేస్తారు. దీంతోపాటు సెమినార్లు, భాషపై శిక్షణలకు కూడా వాడతారు. ఇక ఎం–1 వీసాలను వృత్తివిద్యా కోర్సులు, నాన్ అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్‌లకు వాడుతుంటారు. 'బ్రెజిల్, చైనా, కొలంబియా, ఇండియాల్లో ఒక్కో దానికి చెందిన 2,000 మందికి పైగా విద్యార్థులు వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలోనే ఉన్నారు. వీరిలో అత్యధికంగా భారతీయుల సంఖ్య 7,000. వీసా పాలసీల్లో మార్పులు అవసరం. మారుమూల ప్రాంతాల్లో కూడా అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపేలా ఇంటీరియర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాన్ని బలోపేతం చేయాలి. చట్టంలో కాంగ్రెస్ పలు సవరణలు చేయాలి. ద్వంద్వ ఉద్దేశాలను విద్యార్థి వీసాలకు వర్తింపజేయకూడదు. దీంతోపాటు ప్రతి స్టూడెంట్ చదువు పూర్తయిన తర్వాత స్వదేశానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలి' అని జెస్సీకా ఎం.వాఘన్ పేర్కొన్నారు. ఇక హెచ్–1బీ వీసాలకు రెండేళ్ల గడువు మాత్రమే ఉండాలని జెస్సీకా పేర్కొన్నారు. వీటిని అవసరాన్ని బట్టి నాలుగేళ్లకు పొడిగించుకొనేలా అవకాశం ఇవ్వాలన్నారు. గ్రీన్‌కార్డు పిటిషన్ల ఆధారంగా ఆటోమేటిక్‌గా పొడిగింపులు లభించకూడదని కమిటీకి సూచించారు. ' రీసెర్చ్, నాన్ ప్రాఫిట్ సహా వీసాల సంఖ్య 75,000లోపే ఉండాలి. ప్రస్తుతం అపరిమితంగా ఉంది. ఒకవేళ వీసా సబ్‌స్క్రిప్షన్లు ఎక్కువగా ఉంటే.. అత్యధికంగా వేతనాలు చెల్లించే సంస్థకు కేటాయించారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ ప్రతిభ ఉన్నవారికి అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులుగా చాలా పరిమిత సంఖ్యలో.. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే వీసాలు కేటాయించాలని ఆమె సూచించారు. అమెరికాలో ఉద్యోగులకు కొదవ లేదని జెస్సీకా పేర్కొన్నారు. ఒక్క స్టెమ్ డిగ్రీలు పూర్తి చేసి.. ఆయా రంగల్లో పనిచేయకుండా.. లేదా ఉద్యోగాలకు దూరంగా ఉన్నవారి సంఖ్యే 20 లక్షలు ఉందని గుర్తుచేశారు.

## అహింస వాదంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన

# ఉద్యమ నేత మహాత్మా గాంధీ

### • కరీంనగర్ సుడా చైర్మన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, జనవరి30(ది క్రైమ్ న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాడు ఉప్పు సత్యాగ్రహంతో అహింసా మార్గంలో ఈ దేశ స్వాతంత్ర ఉద్యమానికి నాందిపలికిన మహా నాయకులు మహాత్మా గాంధీ, ఈ దేశాన్ని ఆక్రమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టడానికి కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు ఏవో హ్యూమ్ తో గారితో కలిసి ఉద్యమాన్ని నడిపి ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను అందించిన మహాత్మా గాంధీ అని, ఆ మహానేతను చంపిన కాటిసీను పూజిస్తూ నేడు ఈ దేశంలో కొంత మంది దుర్మార్గులు వారి భావజాలాన్ని దేశ ప్రజలపై చూపించే ప్రయత్నం చేస్తున్నారని,



ప్రజాస్వామ్య వాదులంతా ఏకమై మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని వారి ఆశ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి, తాజుద్దీన్, శ్రవణ్ నాయక్, తమ్మడి ఎజ్రా, దన్న సింగ్,దండి రవీందర్,మసుమ్, ఖలీల్, భారీ, బషీర్, కుర్ర పోచయ, అస్తపురం రమేష్, చెర్ల పద్మ, అస్తపురం తిరుమల, మహాలక్ష్మి, ఊరడి లత, జ్యోతి రెడ్డి, అజయ్, రాజకుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నూతన ఎంపిడిఓ కార్యాలయం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్ సమీపంలోని భవనంలోకి నూతనంగా తరలించిన ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి ఆర్టిసి బస్సు డిపోకు ఎంపీడీవో కార్యాలయ భూమి ని అప్పగించినందున, ఎంపిడిఓ కార్యాలయాన్ని రైల్వే స్టేషన్ రోడ్డు లోని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని అన్నారు.నూతన కార్యాలయం ముందు ఉన్న ఓపెన్ ప్లేస్‌ను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎంపిడిఓ కార్యాలయం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పి సీఈఓ నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కుంభాభిషేకానికి తుని పీఠాధిపతికి ఆహ్వానం..

**కాళేశ్వరం జనవరి 30 (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం, కాళేశ్వరం క్షేత్రంలో ఫిబ్రవరి 7 8 9 తేదీలలో జరిగే కుంభాభిషేకం నిర్వహించుటకు దేవదాయ శాఖ మరియు శృంగేరి పీఠాధిపతుల ఆదేశాల మేరకు ఆర్ జె సి రామకృష్ణ రావు, యాదగిరి వేద పాఠశాల చైర్మన్ కుంబాభిషేకం మెంబర్ గోవిందా హరి ఆధ్వర్యంలో కాళేశ్వరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్, మహేష్, ఉప ప్రధానార్చకులు పనకంటి పనింద్ర శర్మ రాజమహేంద్రవరం సమీపంలోని తుని తపోసన ఆశ్రమ పీఠానికి వెళ్లి కాళేశ్వరంలో కుంభాభిషేకం నిర్వహించాలని ఆలయ సాంప్రదాయ ప్రకారం పీఠాధిపతులు శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిని దర్శించుకుని ఆహ్వానం అందజేశారు. ఈనెల 20న కర్ణాటకలోని శృంగేరి పీఠానికి వెళ్లి శ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామిని ఆహ్వానించగా ప్రయాగ్రాజ్ మహా కుంభమేళలో ఉండడంతో అనుబంధ పీఠమైన తుని పీఠాధిపతిని ఆలయ అధికారులు ఆహ్వానించారు.



# ప్రభుత్వం హామీలను వెంటనే నెరవేర్చాలి

## -మాజీ మున్సిపల్ చైర్మన్ కాంతయ్య

**లక్షెట్టిపేట, జనవరి30 (క్రైమ్ న్యూస్):** ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య డిమాండ్ చేశారు.గురువారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక గాంధీ చౌక్ లో ఆయన విగ్రహానికి ప్రభుత్వ వైఫల్యం పై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రజలను ఓట్లు వేసే వరకు నమ్మించి నేడు పట్టించుకోవడం లేదన్నారు.హామీలను విస్మరించి ప్రజలను మభ్య పెడుతుందన్నారు. అంతకుముందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం 420 రోజులు గడిచిన ఇంకా హామీలు నెరవెర్చకుండా ఫోర్ ట్వంటీ



ప్రభుత్వంగా మారిందన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసిగిపోయారని, ఎక్కువ రోజులు ఈ ప్రభుత్వం అధికారంలో ఉండదన్నారు. వెంటనే ప్రజల సమస్యలు తీర్చి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, నాయకులు రాజన్న, షేక్ చాంద్,జిన్ని వెంకటేష్, అన్వర్, తిరుపతి, సత్తన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి మార్గానికి పితామహుడు మహాత్మా గాంధీ: ఎం.డి సలీం



**కూకట్ పల్లి జనవరి 30 (ది క్రైమ్ న్యూస్):** మన దేశ జాతిపిత ఆదర్శ మహానీయుడనీ, శాంతి మార్గానికి పితామహుడనీ కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు ఎం.డి సలీం అన్నారు. గురువారం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు ఎం.డి సలీం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి బాలాజీనగర్ డివిజన్ యూత్ అధ్యక్షుడు ఎం.డి సుల్తాన్, బాలానగర్ డివిజన్ యూత్ అధ్యక్షుడు ఎం.డి హర్షద్, సోను, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన బండి రమేష్



**కూకట్ పల్లి జనవరి 30 (ది క్రైమ్ న్యూస్):** ఆపదలో ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బికి చెందిన సుగుణ కి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 60,000/- రూపాయల విలువైన చెక్కు మంజూరవడంతో గురువారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు పేదలు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పరిహారం అందుతుందన్నారు. కార్యక్రమంలో ఏ.బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, సీనియర్ నాయకులు మగ్దూం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రకాష్, సుధాకర్, అరుణ్, సలీం, పర్వేజ్ రాజ్ పటేల్, వరాహల స్వామి, రజిత జోజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

### కుంభాభిషేకానికి తుని పీఠాధిపతికి ఆహ్వానం..

**కాళేశ్వరం జనవరి 30 (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,మహాదేవపూర్ మండలం, కాళేశ్వరం క్షేత్రంలో ఫిబ్రవరి 7 8 9 తేదీలలో జరిగే కుంభాభిషేకం నిర్వహించుటకు దేవదాయ శాఖ మరియు శృంగేరి పీఠాధిపతుల ఆదేశాల మేరకు ఆర్ జె సి రామకృష్ణ రావు, యాదగిరి వేద పాఠశాల చైర్మన్ కుంబాభిషేకం మెంబర్ గోవిందా హరి ఆధ్వర్యంలో కాళేశ్వరం దేవస్థానం కార్య నిర్వాహణాధికారి ఎస్, మహేష్, ఉప ప్రధానార్చకులు పనకంటి పనింద్ర శర్మ రాజమహేంద్రవరం సమీపంలోని తుని తపోసన ఆశ్రమ పీఠానికి వెళ్లి కాళేశ్వరంలో కుంభాభిషేకం నిర్వహించాలని ఆలయ సాంప్రదాయ ప్రకారం పీఠాధిపతులు శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిని దర్శించుకుని ఆహ్వానం అందజేశారు. ఈనెల 20న కర్ణాటకలోని శృంగేరి పీఠానికి వెళ్లి శ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామిని ఆహ్వానించగా ప్రయాగ్రాజ్ మహా కుంభమేళలో ఉండడంతో అనుబంధ పీఠమైన తుని పీఠాధిపతిని ఆలయ అధికారులు ఆహ్వానించారు.




## మాష్టి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా చిన్న స్వామి

### - మొదటి సారిగా మాష్టి సంఘం ఏర్పాటు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర మాష్టి-45 కుల సంఘం అధ్యక్షునిగా పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ ఉప్పల ఫంక్షన్‌లో గురువారం రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన సభ్యులతో జరిగిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. మొదటి సారిగా మాష్టి సంఘాన్ని ఏర్పాటు చేస్తూ కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన చిన్నస్వామి తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దర్శనం వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా మహేందర్, సారయ్య, స్వామి, సురేష్, రవి ఎన్నికయ్యారు పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర అద్యక్షులు చిన్న స్వామి మాట్లాడుతూ మాష్టీ కుల హక్కుల సాధనకు సంఘం సభ్యుల సహకారంతో పోరాడుతామని హామీ ఇచ్చారు. సమావేశంలో పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## - బానోత్ సీతారాం నాయక్ సీపీఎం పట్టణ కార్యదర్శి..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ పట్టణం లోని మల్లు స్వరజ్యం నగర్ లో మేకల వీరష్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా.. సీతారాం నాయక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అమలు చేసిన పథకాలు అరకొరకగా ఉన్నాయని అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 6,000 ఇండ్లు మంజూరు చేసి పేదలందరికీ గృహవసతి కల్పించాలని చెప్పారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సంవత్సరంలోపు నెరవేరుస్తామని చెప్పి అధికారం వచ్చి సంవత్సర కాలం దాటిన హామీలన్నీ పూర్తిస్థాయిలో అందట్లేదని విమర్శించారు. అలాగే ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని పేదలు 2014 నుండి ఇల్లు కట్టుకొని నివసిస్తున్న పేదలకు ఇంటి నెంబర్లు హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. అలాగే రైతు భరోసా రైతులకు క్షేత్రస్థాయిలో అందకపోవడం వల్ల పెట్టుబడి సాయం అందక రైతులు ఇబ్బందికి గురవుతున్నారని వెంటనే రైతు భరోసాని కూడా అందించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో శాఖ కార్యదర్శి మేకల వీరేష్. షాజహాన్. వెంకన్న. పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# టీజీఎస్ ఎన్పీడీసీఎల్ మరమ్మత్తులు

## - కొరకు రూ 47.15 లక్షలు మంజూరు
## - మంత్రి శ్రీధర్ బాబు చొరువతో నిధులు మంజూరు
## - కృతజ్ఞతలు తెలియజేసిన తోట్ల.తిరుపతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:** మంథని నియోజకవర్గంలోని వివిధ మండలా లలో టీజీఎస్ ఎన్పీడీసీ ఎల్ మరమ్మ త్తులు, అభివృద్ధి పనులు కోసం రాష్ట్ర ఐటీ పరి శ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరువతో రూ 47.15 ల క్షల నిధులు మంజూరు అయి నట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. మంథని మండలంలోని శ్రీపాద కాలనీకి రూ 2.5 లక్షలు, ముత్తారం మండలంలోని మచ్చుపేటకు (బగుల్ల గుట్ట)రూ 12 లక్షలు, కమాన్ పూర్ మండలంలోని రొంపికుంటకు రూ 9.5 లక్షలు, రామగిరి మండలంలోని రాజాపూర్ కు రూ 5.40 లక్షలు, లద్నాపూర్ కు రూ 6.30 లక్షలు, గొల్లపల్లి కి రూ 1.70 లక్షలు, సుందిళ్లకు రూ.3.5 లక్షలు, రామయపల్లికి రూ 4.16 లక్ష నిధులు మంజూరైనట్లు ఆయన వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమమే ధ్యే యంగా పనిచేస్తున్న శ్రీధర్ బాబుకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో చేపట్టనున్న పనులను త్వరలోనే ప్రారంభించినట్లు వివరించారు.

# బీ సీ రాజకీయ యుద్ధ భేరికి తరలిరండి

## - రాష్ట్ర బీ సీ జే ఏ సీ కన్వీనర్ రవి



**లక్షెట్టిపేట, జనవరి 30(క్రైమ్ న్యూస్):** ఫిబ్రవరి 2 న హలో బీసీ – చలో వరంగల్ బీసీ రాజకీయ యుద్ధభేరికి బీసీలందరూ తరలి రావాలని తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్ కళ్యాణం రవి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఐబీ విశ్రాంత భవన్ లో బీసీ రాజకీయ యుద్ధ భేరి పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు. తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఇప్పటికైనా బీసీల డిమాండ్స్ నెరవేర్చుకోవాలన్నారు.స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్స్ కల్పించాలన్నారు.ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ రద్దు చేయాలన్నారు.బీసీ ల రక్షణ కు అట్రాసిటీ చట్టం తీసుకురావాలన్నారు. ఫీజు రియింబర్స్మెంట్, పరిశ్రమల స్థాపనకు సహకరించాలన్నారు. అంతేకాకుండా పేద బీసీ లకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్, గొల్లకూర్మల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజన్న యాదవ్, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్, నాయకులు పాదం శ్రీనివాస్, జిన్ని వెంకటేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:** కమాన్పూర్ మండలం లోని పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన అటుకపురం చందు కూతురు వైష్ణవికి ఇటీవల గొంతు ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం అనవేణ వేణు ద్వారా సమాచారం అందుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యులను వారి ఇంటికి పంపి ఈనిరుపేద కుటుంబానికి సుందరం ఫౌండేషన్ సంస్థ సహకారంతో 25కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు, అలాగే వారి కుటుంబ పరిస్థితి గురించి తెల్సుకుని అన్ని విధాల అండగా ఉంటానని ఫౌండర్ వెంకటస్వామి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేకర్, గుంజపడుగు నవీన్, కన్నూరి నగేష్, దండే తిరుపతి, చిప్పకుర్తి శ్రావణ్, కుక్క ప్రసాద్ తో పాటు పెంచికల్ పేటకు చెందిన అనవేణ వేణు, గడ్డం నగేష్, కుంభం రవి, అనవేన మనోహర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆరాటం

## - బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:-** రాబోయే స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతుందని బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆరోపించారు. పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళబోలు మాటలు చెప్పి ప్రజలని మోసం చేస్తున్నారని ఇప్పుడున్న మంత్రి వర్గంలోని మంత్రులందరికి ఒక స్పష్టత లేదని ఏదో కాలయాపన చేసే పనిలో ఉన్నారని, మరి గ్రామాల్లో అర్హులకి పథకాలు అందడం లేదని కేవలం కాంగ్రెస్ కార్యర్తలకే పరిమితమవు తున్నాయని అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం పేదలందరికి ఇండ్లు ఉండాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద సుమారు 2 కోట్ల ఇండ్లు కట్టియాలని భావించింది అందులో భాగంగానే మన తెలంగాణ రాష్ట్రానికి సుమారు 20 లక్షల ఇండ్లు మంజూరయ్యే అవకాశం ఉన్నందున ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ఇస్తున్న ఇండ్లకి ఇందిరమ్మ పథకం అనే పేరు నామకరణం చేస్తూ ప్రజలని మోసం చేసే ప్రయత్నం చేస్తుంది ఇంకా రేషన్ కార్డులకి కూడా కేంద్రం ఆమోదం తెలుపడంతో ఇప్పుడు కాంగ్రెస్ ఈ ప్రస్తావన కూడా ముందుకు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తుంది. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని అదేవిదంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి ఇందిరమ్మ అనే పేరు పెడితే సహించబోమని, ఈ పథకాలన్నీ గ్రామాల్లో కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే పరిమితం కాకుండా అర్హులైన నిరుపేద కుటుంబాలకి అందాలని లేని పక్షాన బీజేపీ పార్టీ తరుపున తీవ్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామణి అయన హెచ్చరించారు.

# మంత్రి శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిసిన రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు



రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబును రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు రావడంలో భాగంగా దావోస్ సింగపూర్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని లక్ష 79 వేల కోట్లు రూపాయలను పెట్టుబడులుగా తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకేళు తున్న తెలంగాణ ఐటీ భారీ పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ను మర్యాద పూర్వ కంగా కలిసి పూల బొకే శాలువా తో రామగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించిన్నారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ నాయకులు తాళ్లపల్లి చంద్రయ్య పొన్నం సత్య నారాయణ ,తొగరి లింగయ్య తాటి శ్రీనివాస్, జమీల్, గౌర్రె ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు ఫిబ్రవరి 7న లక్షల డప్పులతో కదలిరండి

## - మంథని మండలంలో గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ నాయకుల విస్తృత ప్రచారం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:** మంథని మండలంలోని ఆరిందా మల్లారం వెంకటాపూర్ బట్టుపల్లి కాన్సాయిపేట్ అడవి సోమనపల్లి గ్రామాల్లో మాదిగ వాడల్లో మంథని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు వాడవాడ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పిలుపుమేరకు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్లో నిర్వహించే లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించే దిశగా గ్రామ గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి మాదిగ సోదరీ సోదరీమణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి భవిష్యత్ తరాల జాతి ప్రయోజనాలు కాపాడాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంథని చందు, జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్, ఏస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్, బూడిద శంకర్, బూడిద తిరుపతి, మంథని లింగయ్య, గాడేపు బానేష్, డప్పు కళాకారుల సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆరెపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ కాసిపేట సాంబయ్య వివిధ గ్రామాల కు చెందిన మాదిగ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనస్ డబ్బులు ఇప్పించండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:** రైతులకు రావలసిన బోనస్ డబ్బులు ఇప్పించాలని కోరుతూ పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం సమర్పించారు. పాలకుర్తి మండలం భామల నాయక్ తండా కు చెందిన రైతులకు సన్న వడ్ల బోనస్ డబ్బులు ఇప్పటి వరకు రాలేదని ఆ వినోద్ పత్రంలో పేర్కొన్నారు. వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని ప్రభుత్వ పరంగా వచ్చే బోనస్ను వెంటనే ఆయా రైతులకు వేయాలని కోరారు. వడ్ల డబ్బులు మాత్రమే వచ్చాయని బోనస్ రావాల్సి ఉందని వాటిని వెంటనే ఇప్పించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రైతులు బానోతు బుజ్జి, భూక్య నిఖిలేష్, బాదావత్ చందర్ , బాదావత్ రాజు, బాదావత్ రాజేశ్వరి ,భూక్య తిరుపతి. ఇస్లావత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీకి ఘనమైన నివాళులు

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి, 30(ది క్రైమ్ న్యూస్):** స్వాతంత్ర్య సంగ్రామంలో భారత దేశం కోసం ప్రాణాలర్పించిన పూజ్యనీయులు బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో అమరవీరుల స్మృత్యర్థం కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరులైన ఎందరో మహానుభావుల అమరవీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి, 30 న అమర వీరుల స్మృత్యర్థం దినోత్సం సందర్భంగా కలెక్టర్ అధికారులతో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 30 వ తేదీన గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులై త్యాగధనులుగా నిలిచారన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ భావి తరాలకు తెలియజేయడం మన బాధ్యత అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు కలెక్టరేట్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ మధుమోహన్, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు కుష్టు వ్యాది పై అవగాహన కల్పించాలి..

## - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి, 30(ది క్రైమ్ న్యూస్):** స్పర్శ్ కుష్టు వ్యాది అవగాహన కార్యక్రమము ఈ రోజు నుండి ప్రారంభమై ఫిబ్రవరి 13వ తారీకు వరకు క్షేత్ర స్థాయి సిబ్బంది అన్ని గ్రామాల్లో ప్రజలకు కుష్టు వ్యాది పై అవగాహన కల్పించాలని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డు లో గల ఐ ఎం ఏ హాలు నందు ఏర్పాటు చేసినటువంటి ఇంటెగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్ రెండో బ్యాచ్ శిక్షణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పర్శ లేని మొద్దు బారిన మచ్చలు, రాగి వర్ణపు మచ్చలు గుర్తించినట్లైతే వారిని స్థానిక పిహెచ్ సి వైద్యుని వద్దకు పంపించి ఒక వేళ వ్యాధి నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స అందించాలని తెలిపి, మహాత్మ గాంధీ కలలు ఉన్న విదముగా సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారత దేశ నిర్మాణములో అందరితో కలిసి కృషి చేస్తానని మహాత్మ గాంధీ వర్ధంతి రోజు కార్యక్రమములో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను అని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, ట్రైనింగ్ డాక్టర్ సౌజన్య, బిజినెస్ మేనేజర్ ప్రశాంత్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ లవరం, వాల్య, నరసింహ స్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలి శెట్టి రామకృష్ణ, డి ఈ ఓ ఉమాకర్, అరుణ్, ఎల్ డి కంప్యూటర్ అరుణ్, శ్రీనివాస్, ఐలయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాను

- బతకడానికి వస్తే రాజకీయాల్లోకి రావద్దా ?
- రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అనవసరపు ఆరోపణలు
- బడుగు వర్గాల యువకుడు రాజకీయాల్లో ఉండకూడదా..!
- నిరాదరమైన ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు ఉంటాయి
- బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు



**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):** నిరుపేద కుటుంబంలో పుట్టి రెక్కలు ముక్కలు చేసుకోని కుటుంబ సభ్యుల మద్దతుతో రాజకీయాల్లోకి వచ్చి ఆటు రాజకీయాల్లో ఇటు వ్యాపారంలో ఎదుగుతున్న తనపై కొందరు వ్యక్తులు నిరాదరామైన ఆరోపణలు చేస్తూ తనతో పాటు,తన కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గూరి చేస్తూ తనను ఇబ్బందుల పాల్జేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు అన్నారు.గురువారం నాడు దేవేందర్ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాలనీ వాసులు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేఖరులతో బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ లోని రిక్షపుల్లర్ కాలనీలో తన తండ్రి రిక్ష కార్మికుడిగా,నా తల్లి పలు ఇండ్లలో పని చేసి మమ్మల్ని ఈ స్థాయికి తెచ్చారని నేను చదువు పూర్తి కాగానే ప్రయివేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల సహకారంతో చిన్నపాటి వ్యాపారం మొదలు పెట్టి ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు.అయితే 2020 సంవత్సరంలో వచ్చిన కార్పొరేషన్ ఎన్నికలలో తనను పోటీ చేయకుండా అడ్డుకున్నారని అయిన పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి గెలిపించానని అన్నారు. అప్పటి నుండే తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి తనపై తప్పుడు కేసులు పెట్టించి తనను ఇబ్బందులు పెడుతున్నారని వాపోయాడు.నేను ఉన్న లేకున్నా మా కాలనీలో జరిగే ప్రతి అంశాన్ని తనకు ఆపాదిస్తూ తనపై లేని పోని ఆరోపణలు చేస్తూ తనను తన కుటుంబాన్ని అప్రతిష్టకు గురి చేస్తున్నారని అన్నారు.తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొంతమంది బోడుప్పల్ పెద్దమనుషులు నోరు తెరిస్తే బతకడానికి వచ్చినోళ్ళని మా ఇండ్ల దగ్గరికి వచ్చి దాడులు చేస్తున్నారు.బూతులు తిడుతున్నారు.అంటే బ్రతకడానికి వచ్చిన వాళ్ళు రాజకీయం చేయొద్దా...నా పేరుతో, ప్రేమతో కొంతమంది మిత్రులు జెన్నరాజు యువసేన అని పేరు పెట్టుకుంటే వారిపైన తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది చేస్తున్నారు. కొంతమంది పత్రిక మిత్రులు నాపై తప్పుడు రాతలు రాస్తున్నారు.రాబోయే ఎన్నికల్లో నాకు భవిష్యత్తు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఎక్కడ గొడవ జరిగిన కొంతమంది నా పేరుతో మీడియా ముందల నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు.ఇక్కడ గొడవలు జరగడానికి కారణం బోడుప్పల్ కు సంబంధించిన కొంతమంది పెద్ద మనుషులు కావాలని గొడవలు సృష్టిస్తున్నారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు దేవేందర్ నగర్ కాలనీ అధ్యక్షులు దుప్పల్లి భగవంతు, మాల్ల కృష్ణ, జోగు సుధాకర్, మొగిలిపాక శంకర్, కాటం స్వామి,బైరు మధు,కర్ర బీరప్ప, స్థానిక శశి కుమార్, మురళి గౌడ్, ఏనుగు శ్రీశైలం, జన్న ధర్మయ్య, నకిర్త సోమేశ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కృత్రిమ మేధాపై అవగాహన




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోగల జేఎన్టీయూ కళాశాలలో విద్యార్థులకు కృత్రిమ మేధా పై అవగాహన కల్పించారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ హైదరాబాద్ చాప్టర్ (ఐ ఐ ఐ ఈ హైదరాబాద్) యొక్క 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని( సెంటినరీ కాలనీ) జేఎన్టీయూ విద్యార్థులకి కృత్రిమ మేధా (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) మీద అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఐ ఐ ఐ ఈ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ ఎం ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో ఎస్టిపిపి నుండి వి. భార్గవ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కృత్రిమ మేధ అనగానేమి? ఈ కృత్రిమ మేధ ను మనం ఎందుకు వాడాలి? ఈ కృత్రిమ మేధ వల్ల కలిగే లాభాలు ఏమిటి? వంటి అంశాల మీద ఈ సదస్సు లో అవగాహన కల్పించడం జరిగింది. కృత్రిమ మేధ అనేది ఒక ఇంజనీరింగ్ విభాగానికే కాకుండా అన్ని రంగాలలోనూ దీని ఉపయోగం ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ ఈ కృత్రిమ మేధను ఆధారం చేసుకుని పని చేస్తారన్నారు. సాంకేతిక పరంగా కృత్రిమ మేధ కొరకు ఉపయోగించే సాఫ్ట్వేర్ టూల్స్ గురించి తెలపడం జరిగింది. అలాగే దీనిని ఉపయోగించడం వల్ల ప్రోడక్టివిటీ పెరుగుతుందని అన్నారు. ఈ సదస్సు లో సుమారు 200 మంది జేఎన్టీయూ మంథని విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హానరబుల్ సెక్రెటరీ, ఐ ఐ ఐ ఈ కె.చంద్రశేఖర్, ఆర్జి-త్రీ జియం ఎన్.సుధాకరరావు, ఆర్జీ-టు జి.ఎం బి వెంకటయ్య, మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30(ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని తన చాంబర్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3 వ తేదీ నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే థియరీ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలు 40 కేంద్రాలు, థియరీ పరిక్షలు 20 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెషన్ లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. థియరీ పరీక్షలకు గాను జిల్లాలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో 4392 మంది రెండవ సంవత్సరంలో 4910 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ కృష్ణవేణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదార్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, ఆర్.టి.సి డి.ఎం. ఎం. శివప్రసాద్, విద్యాశాఖ ఎ.సి.జి.ఈ ఎం. శ్రీరాములు, పోస్టల్ అధికారి గోపాలకృష్ణ, మునిసిపల్ డి.ఈ సి.హెచ్. ఉపేందర్, ఎన్.పి.డి.సి.ఎల్ అధికారి బి. రాజ్యలక్ష్మి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ నివాసం వద్ద చెత్త పోసిన స్వాతి మలివాల్..

## అదుపులోకి తీసుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ (ది క్రైమ్ న్యూస్):** రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ వినూత్నంగా నిరసన తెలిపారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ నివాసం వద్ద చెత్త పోశారు. ఢిల్లీ అంతా చెత్తమయంగా మారిందని, ఆప్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్, ఆప్ ప్రభుత్వంపై స్వాతి మలివాల్ మండిపడ్డారు. 'ఈ నిరసన ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా నేడు దారుణమైన స్థితిలో ఢిల్లీ ఉంది. ఢిల్లీలోని ప్రతి మూల మురికిగా ఉంది. రోడ్లు నాశనమయ్యాయి. మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. నగరం మొత్తం చెత్త కుండీగా మారింది. నేను అరవింద్ కేజ్రీవాల్‌తో మాట్లాడటానికి ఇక్కడికి వచ్చా. ఆయన గూండాలకు లేదా పోలీసులకు నేను భయపడను' అని అన్నారు. కాగా, రోడ్డుపై చెత్త కుప్ప పేరుకుపోయినట్లు వికాస్‌పురికి చెందిన మహిళలు తనకు ఫిర్యాదు చేశారని స్వాతి మలివాల్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినప్పటికీ, శుభ్రం చేసేందుకు ఎవరూ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో స్థానిక మహిళలు నిర్వహించిన పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. 'ఈ చెత్తను అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి తీసుకెళ్తాం. ఢిల్లీలోని ప్రతి ప్రాంతానికి ఆయన ఇచ్చిన ఈ మురికి బహుమతిని ఏమి చేయాలో అడుగుతాం. కేజ్రీవాల్ ఎంతమాత్రం ఆమ్ ఆద్మీ కాదు. ఆయనకు ఢిల్లీ వాస్తవాల గురించి తెలియదు' అని మీడియాతో అన్నారు. దీనికి ముందు మూడు లారీల చెత్తతో కేజ్రీవాల్ నివాసానికి వెళ్తానని ఆమె ప్రకటించారు. మరోవైపు ఒకప్పుడు అరవింద్ కేజ్రీవాల్ ప్రధాన అనుచరురాలిగా ఉన్న స్వాతి మలివాల్ ఆప్ మద్దతుతో రాజ్యసభ ఎంపీ అయ్యారు. ఆ తర్వాత ఆ పార్టీకి, అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా మారారు. గత ఏడాది మేలో కేజ్రీవాల్ ఇంటి వద్ద ఆయన అనుచరుడు దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాటి నుంచి అరవింద్ కేజ్రీవాల్, పార్టీ నేతలకు వ్యతిరేకంగా స్వాతి మలివాల్ గళమెత్తుతున్నారు.

# హెల్మెట్ భారం కాదు.. ధరిస్తే ముప్పు తప్పుతుంది

- హెల్మెట్ వినియోగం తప్పనిసరి అంటున్న పోలీసులు, రవాణాశాఖ
- హెల్మెట్ ధరించి ప్రమాదాల బారినుంచి తప్పించుకోండి
- హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తే చర్యలు
- వాహనదారుల్లో చైతన్యం కోసం యమ ధర్మరాజు వేషంలో రిశ్విక్








**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నుండి 3వ, 4వ, 5వ తరగతుల విద్యార్థిని, విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బైక్ పై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, కారు ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ తప్పని సరిగా వాడాలని, రోడ్డు పై వెళ్ళే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి స్థానిక పోలీస్ వారికి సహకరించాలని విద్యార్థిని, విద్యార్థులు పాటల ద్వారా, నృత్యాల ద్వారా తెలియ జేశారు. ఈ కార్యక్రమం నకు 5వ తరగతి చెందిన రిశ్విక్ అనే అబ్బాయి యమ ధర్మరాజు వేషంలో ఆకట్టుకున్నాడు. హెల్మెట్ లేకుండా వచ్చు ప్రయాణికులను యమ ధర్మరాజు "నిన్ను నరకానికి తీసుకెళ్తా మానవ" అనే డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి రామగిరి ఎస్సై చంద్ర కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలను కృష్ణవేణి విద్యార్థులు చాలా బాగా వివరించారని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేయుటలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ముందు వరుసలో వుంటుందని అన్నారు.

హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు పోయే సందర్భాలు చాలా తక్కువ. దీనివల్ల ముప్పు చాలా వరకు తప్పుతుంది. ప్రతిరోజు బైక్ నడిపించే సమయంలో హెల్మెట్ తప్పనిసరి ఉపయోగిస్తా. సాయంత్రం వేళ్లలో వాహనం నడుపుతున్నప్పుడు దుమ్మూ, ధూళీ నుంచి ముఖాన్ని కాపాడుకొవచ్చు. వాహనదారుల్లో చైతన్యం కోసం.. పోలీసుశాఖ జిల్లాలో అన్ని మండలాల్లో వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తోంది. ప్రదర్శనలు, పలు కూడళ్లలో వాహనదారులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నది. తనిఖీల సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనసరి అని ప్రాథమిక అవగాహన వచ్చేందుకు జరిమానాలు విధిస్తూనే వివరాలు నమోదు పక్రియను చేపడుతారు. రెండు మూడు దఫాలుగా సదరు వాహనం, అదే వ్యక్తి నిబంధనలు ఉల్లంఘించి పట్టుబడితే చర్యలు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు

- తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన రాజాపూర్ గ్రామ ప్రజలు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:** రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామానికి టీజీఎస్ ఎన్పీడీసీఎల్ మరమ్మత్తుల కోసం, గ్రామ అభివృద్ధి కోసం సంబంధించిన కరెంట్ లైన్ కోసం అడగగానే తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరువతో గ్రామానికి 6,30,000/- రూపాయలను నిధులను మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించడం జరిగింది. రాజాపూర్ గ్రామానికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి రాజాపూర్ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ. ఈశ్వర్ ప్రసాద్, డిఈ ప్రభాకర్, ఏఈఈ మహేందర్ రెడ్డి, ఎల్ఏం రమేష్, ఏఎల్ఏం. అంజి, రాజాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెల కొమురయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటేటి రవి, కన్నూరి లింగయ్య, ఎలువక సంపత్,మొగిలి రేణుక, పోలవేన భీమయ్య, గ్రామ ప్రజలు పుల్లెల రాజేశం, వేముల స్వరూప, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

## - మంత్రి శ్రీధర్ బాబుకు మెమోరాండంఅందజేత





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:** రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామస్తుల భూ నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని మంథని అసెంబ్లీ నియోజకవర్గ మాజీ అధ్య క్షులు బర్ల శ్రీనివాస్, నాయకు లు తొగరి లింగయ్య, తాళ్ల పెల్లి చంద్రయ్య, పొన్నం సత్యనారాయణ, తాటి శ్రీనివాస్ ,జమీల్. గొర్రె ప్రకాష్, గండి ప్రశాంత్, వీరగొని శ్రీకాంత్‌లు కోరారు. గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలని హైదరాబాద్ లోని మంత్రివర్యులు ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రికి దుద్దిల్ల శ్రీధర్ బాబు నివాసంలో లద్నాపూర్ గ్రామంలోని పలు సమస్యలపై ముఖ్యంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గురించి తొందరగా సమస్యను పరిష్కరించాలని పలు విషయాలను శ్రీధర్ బాబుకు మేయోరండం సమర్పించారు .పలు స్థానిక సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు దృష్టి కి తిసుకెళ్ళాటం జరిగింది. గ్రామ కాంగ్రెస్ నాయకులు వారితో మంత్రి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమస్యను తొందరలోనే పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గ మాజీ అధ్య క్షులు బర్ల శ్రీనివాస్, నాయకు లు తొగరి లింగయ్య, తాళ్ల పెల్లి చంద్రయ్య, పొన్నం సత్యనారాయణ, తాటి శ్రీనివాస్ ,జమీల్. గొర్రె ప్రకాష్, గండి ప్రశాంత్, వీరగొని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి

# కట్టుదిట్టంగా అమలు

- పట్టభద్రులు, టీచర్ ఓటర్ నమోదు పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** శాసన మండలి సభ్యులు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటినీ ని ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, వాల్ రైటింగ్ లు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో పెండింగ్ ఉన్న పట్టభద్రులు, టీచర్స్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్లు పరిశీలించాలని అన్నారు. గురుకులాలలో ప్రవేశాలకు సంబంధించి ఆన్లైన్ అడ్మిషన్ లు ఫిబ్రవరి 1 చివరి తేదీ ఉన్నందున విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తాహసిల్దార్‌ల వద్ద పెండింగ్లో ఉన్న ఆదాయ, కుల, నివాస, సర్టిఫికెట్లు ఈనెల 31 లోపు పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య ,సురేష్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం..

### ఫిబ్రవరి 4 వరకు కుంభమేళాకు బస్సులు రద్దు



**భువనేశ్వర్ (ది క్రైమ్ న్యూస్):** ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. మహా కుంభమేళా కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను ఫిబ్రవరి 4 వరకు రద్దు చేసింది. అనివార్య పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక ఉత్తర్వులో పేర్కొంది. మహా కుంభమేళా, అయోధ్యకు వెళ్లే ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను ఫిబ్రవరి 4 వరకు తక్షణమే రద్దు చేస్తున్నట్లు ఒడిశా ఆర్టీసీ తెలిపింది. తాజా అప్‌డేట్‌ను అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియాలో సమాచారం ఇస్తామని పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక నోటీస్‌ను జారీ చేసింది. అయితే ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళాకు ప్రత్యేక బస్సు సర్వీసులు నిర్వహించాలని గతంలో నిర్ణయించింది. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. అయితే మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమం వద్ద తోపులాట జరిగింది. ఈ సంఘటనలో 30 మంది భక్తులు మరణించారు. 60 మందికిపైగా గాయపడ్డారు. పలువురి జాడ కనిపించడంలేదు. అలాగే అగ్నిప్రమాదాలు వంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ రాష్ట్రం నుంచి భక్తుల రద్దీని తగ్గించేందుకు మహా కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసింది.

## భగవంత్ మాన్ ఢిల్లీ నివాసంపై రైడ్..

## ఆప్ ఆరోపణలను ఖండించిన పోలీసులు



**న్యూఢిల్లీ (ది క్రైమ్ న్యూస్):** పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌కు చెందిన ఢిల్లీలోని అధికార నివాసంపై పోలీసుల రైడ్ జరిగిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపించింది. కపుర్తలా హౌస్‌లోకి వెళ్లేందుకు పోలీసులు అక్కడకు చేరుకున్నారని పేర్కొంది. ఢిల్లీ సీఎం అతిషి ఈ మేరకు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌ను బీజేపీ లక్ష్యంగా చేసుకున్నదని ఆరోపించారు. 'ఢిల్లీలోని భగవంత్ మాన్ ఇంటిపై దాడి చేయడానికి ఢిల్లీ పోలీసులు చేరుకున్నారు. బీజేపీ వ్యక్తులు పట్టపగలే డబ్బులు, బూట్లు, బెడ్ షీట్లను బహిరంగంగా పంపిణీ చేస్తున్నారు. అయినప్పటికీ పోలీసులు వాటిని గమనించరు. ఎన్నికైన ముఖ్యమంత్రి నివాసంపై దాడిని వారు ఎంచుకుంటారు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మరోవైపు ఆప్ ఆరోపణలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. ఢిల్లీ ఎన్నికల కోసం ప్రచారం చేస్తున్న ఆప్ నేత, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అధికారిక నివాసం కపుర్తలా హౌస్‌పై రైడ్ చేయలేదని స్పష్టం చేశారు. సీ విజిల్ పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదును దర్యాప్తు చేయడానికి రిటర్నింగ్ ఆఫీసర్ నేతృత్వంలోని బృందం అక్కడకు చేరుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అయితే సెక్యూరిటీ సిబ్బంది లోనికి అనుమతించలేదని చెప్పారు.

# తెలంగాణ రాష్ట్ర వర్కింగ్‌జర్నలిస్టు యూనియన్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

## - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







**భూపాలపల్లి, జనవరి - 30:(ది క్రైమ్ న్యూస్):** గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టియుడబ్ల్యూజే (ఐ జే యు ) జిల్లా అధ్యక్షులు ఖ్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధ సంస్థ అయిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ డైరీ ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా జర్నలిస్టు మిత్రులు పనిచేయాలని కోరారు. దేశంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే అతిపెద్ద యూనియన్ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ అని అలాంటి జర్నలిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కాపాడుతుందని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని చేపట్టాలని ఎమ్మెల్యే గారికి జిల్లా యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అతి త్వరలో భూపాలపల్లి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని, ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం 35 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని, భూపాలపల్లి నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు రాణి జర్నలిస్టులకు అతి త్వరలో ఇండ్లస్థలాలను కేటాయించడం జరుగుతుందని, తెలియజేయడం చాలా సంతోషకరమైన విషయమని జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి సామంతుల శ్యామ్ లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ చర్మ , మరియు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ కారే యూనియన్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము, టెంజు అధ్యక్షులు




సాంబయ్య, పూర్ణచందర్, రవి, సీనియర్ రిపోర్టర్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, సర్వేశ్వర్ రావు, చిరంజీవి, ఐలయ్య, రజనీకాంత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## - నియోజక వర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రధాన నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాయకత్వం అంటే పదవులు కాదు, బాధ్యతలు అని గుర్తు చేస్తూ, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేసే విధంగా సత్సంకల్పంతో ముందుకు వెళ్లాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరి సమస్యలను పార్టీ స్థాయి నుంచి ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే నాయకత్వంలో ఇకపై ప్రతి కార్యకర్త నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై నమ్మకాన్ని పెంచాలని అన్నారు. ప్రతి నాయకుడు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేస్తే మాత్రమే విజయాలు సాధ్యమవుతాయి అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రతినిధులు, పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా...కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించు..!

- కాంగ్రెస్ 420 హామీలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం..
- 420 హామీలను వెంటనే నెరవేర్చాలని పీర్జాదిగూడ బీఆర్ఎస్ శ్రేణుల నిరసన..





**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):** ఓ మహాత్మ కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నగర పరిధిలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికి 420 రోజులు అయిన సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారెంటీలు,420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,లేతాకుల రఘుపతి రెడ్డి,ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు, ఆంజనేయులు, బాలరాజు, యాసారం శ్రీనివాస్, కర్రే కుమార్, వెంకన్న, శంకర్, కిరణ్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను మన భావి తరాలకు అందించాలి

- అర్జీ-త్రీ , అడ్రియాల ఏరియాలలో అమరవీరుల దినోత్సవం
- రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 30:** అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల జి.యం. కార్యాలయ ఆవరణలో గురువారం అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు, అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ, భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణత్యాగం చేసిన ఎంతో మంది త్యాగమూర్తులు, మహానుభావులు, సమరయోధులను స్మరించుకుంటూ జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి రోజున అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ప్రసాదించడానికి వారు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కావున స్వార్ధ ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, ఐకమత్యంగా ఉంటూ, సమాజ హితం కోసం పాటుపడాలని కోరారు. లేదంటే మళ్లీ పూర్వపు స్థితికి వెళ్లే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను మన భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, వివిధ విభాగాధిపతులు చంద్రశేఖర్, రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, నాగేశ్వరరావు, సుధాకర్, ఐలయ్య, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీలకు పల్లవి విధ్యార్థులు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి స్కూల్ 4వ తరగతి విద్యార్థిని ఎస్. శ్రీ ఆధ్య, 5వ తరగతికి చెందిన ఎస్.విహాన్ ఎస్ఓపి సెకండ్ లెవల్ అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి తెలిపారు. ఫిబ్రవరి 9న కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే పోటీలకు హాజరవుతారని పేర్కొన్నారు. పోటీలకు ఎంపికైన విధ్యార్థులకు గురువారం పాఠశాల ఆవరలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ శోభారాణి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్రవంతి, షాజియా, సంతోష్, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ధళిత బంధు ధర్మయుద్ధం

## - ప్రభుత్వ నిర్ణయానికి స్వాగతం



**కాటారం,(ది క్రైమ్ న్యూస్) జనవరి - 30:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రంలో గురువారం రాష్ట ప్రభుత్వ ధళిత బంధు నిధుల అంశం పై తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తు, ధాన్యవాధములు తెలియజేశారు.గత ప్రభుత్వ హాయంలో ఏంపికైన లబ్దిదారులకు వేంటనే నిదులు మంజుర్ చేయాలని మనవి చేయుచున్నమని, ఫ్రీజింగ్ లో కలేక్టర్ గారి ఏకౌంట్లో ఉన్న నిదులను గ్రౌండింగ్ పూర్తి అయినటు వంటి లబ్దిదారుల ఖాతలోకి మళ్ళించాలని ప్రభుత్వనికి, మంత్రి శ్రీధర్‌బాబు గారికి విజ్ఞాప్తి చేస్తున్నము అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ధళితబంధు సాదన సమితి జిల్లా అద్యక్షులు నముండ్ల సంపత్ మహరాజ్,ఉ పాద్యాక్షులు వేమునూరి జక్కయ్య,భూతం మధుకర్, కుమ్మరి తిరుపతి, పంతాకాని సడవలి, పులిగంటి రామన్న, బోడ్డు రాజబాపు జాడి శేఖర్, నార రమేష్, అడ్డురి స్వామి, మంత్రి రాజబాపు, పంతాకాని లస్మయ్య, చిలువురి వేంకటేష్, ముత్తన్న, సమ్మన్న, మల్లారం జంగన్న, జాడి రాజేష్, బౌతు రామయ్య, గోల్కోండ కిరణ్, దుర్గరావు సీతక్క, అర్చన, ధళితబంధు లబ్దిదారులు పాల్గోన్నారు.


# ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024' విజేతలకు బంగారు నాణేలు ప్రదానం

**హైదరాబాద్,(ది క్రైమ్ న్యూస్): జనవరి 30:** ప్రముఖ వంట నూనెల బ్రాండ్ ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024' బంపర్ డ్రా విజేతలకు బంగారు నాణేలు అందజేసింది. ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి ఎంపికైన ముగ్గురు అదృష్టవంతులకు బంగారు నాణేలు లభించాయి. ప్రతి రాష్ట్రం నుండి ఒక విజేతకు 50 గ్రాముల బంగారు నాణెం, ఇద్దరు విజేతలకు 10 గ్రాముల బంగారు నాణేలు ప్రదానం చేయబడ్డాయి. గత పండుగ సీజన్ సందర్భంగా ఈ ప్రమోషనల్ స్కీమ్ నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంది. ఈ పథకంలో పాల్గొనడానికి వినియోగదారులు రెండు 1-లీటర్ ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్లను కొనుగోలు చేయాల్సి వచ్చింది. ప్రతిరోజూ 100 మంది వినియోగదారులు ఒక గ్రాము బంగారం గెలుచుకునే అవకాశం ఉంది. ఈ ఆఫర్‌కు అన్ని రాష్ట్రాల నుండి అద్భుతమైన స్పందన లభించింది. మొత్తం 5500 మందికి పైగా విజేతలు ఒక గ్రాము బంగారు నాణేలను గెలుచుకున్నారు. విజేతల జాబితా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జెమిని ఎడిబుల్స్ %డ% ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, "ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వినియోగదారులకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఉత్పత్తులను అందించడమే కాకుండా, ఇటువంటి ఆఫర్ల ద్వారా వారికి ఆనందాన్ని కలిగించాలని ప్రయత్నిస్తుంది. ఈ ఆఫర్ విజయవంతం కావడం పట్ల సంతోషంగా ఉంది" అని అన్నారు. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ మార్కెటింగ్ జీఎం శ్రీ చేతన్ పింపాలు?టే మాట్లాడుతూ "ఆరోగ్యకరమైన వంట అలవాట్లను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు బహుమతులు అందించడానికి ఈ ఆఫర్‌ను ప్రవేశపెట్టాము. ఈ ఆఫర్ విజయవంతం చేసిన విజేతలకు మరియు పాల్గొన్న కస్టమర్లకు ధన్యవాదాలు" అని అన్నారు.

# చింతగింజల వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే అస్సలోదలరు..ఆ సమస్యలకు చెక్ పెట్టొచ్చు!



కీళ్ల నొప్పులతో బాధపడేవారికి చింతగింజలు దివ్యౌషధంగా పనిచేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చింత గింజల పొడితో దంత సమస్యలను దూరం చేసుకోవచ్చునని చెబుతున్నారు. ఇందుకోసం ముందుగా చింత గింజలను పొడి చేసి అందులో నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయా. దాంతో రోజూ దంతాలను తోముకోవాలి. దీంతో దంతాలు తెల్లగా మారుతాయి. దంతాలపై ఉండే గార, పాచి సైతం మాయమవుతుందని నిపుణులు చెబుతున్నారు. మధుమేహంతో ఇబ్బంది పడుతున్నవారికి చింత గింజలు అద్భుతమైన వరం అంటున్నారు నిపుణులు. ఇందుకోసం చింతల గింజల పొడిని నీళ్లలో కలిపి మరిగించి డికాషన్‌ను తయారు చేసుకోవాలి. ఈ డికాషన్‌ను రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు కప్పు మోతాదులో తాగుతుండాలి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. మధుమేహం అదుపులో ఉంటుంది. అంతేకాదు, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే చింతగింజలను పొడి ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగితే అజీర్ణం తగ్గుతుంది. చింత గింజల పొడి డికాషన్‌ను తాగడం వల్ల హైబీపీ సైతం తగ్గుతుంది. ఈ గింజల్లో ఉండే పొటాషియం బీపీని తగ్గిస్తుంది. చింత గింజల్లో యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ గింజల పొడిలో నీళ్లు కలిపి ఆ మిశ్రమాన్ని గాయాలు, పుండ్లపై రాయాలి. ఇలా చేస్తుంటే అవి త్వరగా మానుతాయి. చర్మంపై మంగు మచ్చలు ఇతర సమస్యలతో బాధపడేవారు చింత గింజలను తీసుకోవాలని సూచిస్తున్నారు. చింత గింజల్లో ఉండే ఆయుర్వేద గుణాలు చర్మం పై ఉన్న మంగు మచ్చల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. చింత గింజలను పొడిలా తయారుచేసి, ఆ పొడిలో తేనె కలిపి మచ్చల ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం వల్ల మంచి ఫలితాలు పొందుతారు. ఈ మిశ్రమాన్ని క్రమం తప్పకుండా అప్లై చేస్తూ ఉంటే.. మీ చర్మం సహజంగా కాంతివంతంగా మారుతుంది. చింతగింజల పొడిని రోజూ ఓ అర టీస్పూన్ మేర రోజుకు రెండు సార్లు నీటితో కలిపి తీసుకోవాలి. పాలు లేదా నెయ్యిని కూడా వాడొచ్చు. దీనివల్ల మోకాళ్ల నొప్పులు దూరమవుతాయి. నాలుగు వారాల్లో మోకాళ్ల నొప్పులు పూర్తిగా నయం కావడానికి అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మోకాలి నొప్పులతో బాధపడే వారు ఈ పొడిని క్రమం తప్పకుండా వాడితే ప్రయోజనం ఉంటుందని సూచించారు.



# నాగకేసర పువ్వులతో ఆరోగ్యప్రయోజనాలు పుష్కలం..! ఇలా వాడితే అనేక సమస్యలకు దివ్యౌషధం..!!

సహజంగా వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడంలో నాగకేసర్ అద్భుతంగా పనిచేస్తుంది. నాగకేసర పువ్వుతో జలుబును తగ్గించుకోవచ్చు. అందుకు గాను.. ఈ పువ్వును తీసుకుని బాగా నలిపి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని నుదుటిపై రాసుకుంటే జలుబు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. నేటి జీవనశైలిలో కడుపు సంబంధిత సమస్యలు సర్వసాధారణం. అజీర్ణం, అసిడిటీ, గుండెల్లో మంట, గ్యాస్, కడుపునొప్పి, వాపు వంటి సమస్యలను అధిగమించడానికి నాగకేసర్ వాడితే ఉపశమనం కలుగుతుంది. . దీని కోసం, మీరు ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నాగకేసర పువ్వులతో తయారు చేసిన పొడి, తేనె కలిపి తీసుకుంటే, అజీర్ణం, అసిడిటీ, గ్యాస్, కడుపునొప్పి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. చాలా మందికి వెక్కిళ్లు వచ్చాయంటే ఒక పట్టాన తగ్గవు. అటువంటి పరిస్థితిలో నాగకేసర పువ్వుల పొడితో వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. అందుకు గాను ఆ పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకోవాలి. అదే పొడిని చెరుకు రసంతో కలిపి కూడా తీసుకోవచ్చు. దీంతో వెక్కిళ్లు



తగ్గిపోతాయి. ప్రస్తుత కాలంలో చాలా మందికి 40ఏళ్లు కూడా దాటకుండానే కీళ్ల నొప్పుల సమస్య కూడా సర్వసాధారణమైపోతోంది. ఈ సమస్య నుంచి బయటపడాలంటే నాగకేసర్ చక్కటి ఔషధంగా పనిచేస్తుంది. దీని కోసం, నాగకేసర గింజల నూనెను కీళ్లపై లేదా నొప్పి ఉన్న ప్రదేశాలపై నెమ్మదిగా మర్ధన చేయాలి.. ఇది నొప్పి నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది.దీంతో కీళ్ల నొప్పులు తగ్గుతాయి. నాగకేసర పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకుంటుంటే జ్వరం కూడా తగ్గుతుంది. పావు టీస్పూన్ తేనెను అర టీస్పూన్ పొడితో కలిపి తీసుకోవాలి. దీన్ని రోజుకు 2 సార్లు తీసుకోవాల్సి ఉంటుంది. నాగకేసర పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకుంటుంటే పైల్స్, ఆస్తమా వంటి సమస్యలు తగ్గుతాయి. ఆ మిశ్రమాన్ని రోజుకు 1 లేదా 2 సార్లు తీసుకోవాలి. నాగకేసర నూనెను గాయాలు, పుండ్లపై రాస్తుంటే అవి త్వరగా మానుతాయి. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ నాగకేసర పువ్వుల పొడిని కలిపి తాగితే తలనొప్పి తగ్గుతుంది. చాలా మంది మహిళలు బహిష్టు సమయంలో అధిక రక్తస్రావంతో ఇబ్బంది పడుతుంటారు. బహిష్టు రక్తస్రావం సాధారణమైనప్పటికీ, అధిక రక్తస్రావం అనారోగ్యకరం. మీరు ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే, నాగకేసరిని ఈ విధంగా ఉపయోగించండి. ఇందుకోసం 250-500 మి.గ్రా.నగకేసర్ పొడిని పాలవిరుగుడుతో కలిపి మూడు రోజులపాటు తినాలి. ఇది కాకుండా మీ రోజువారీ ఆహారంలో మజ్జిగ తీసుకోండి. ఇలా చేయడం వల్ల మెనోరేజియా సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది

# తెల్ల జుట్టు నల్లగా మార్చడానికి హెన్నా అవసరం లేదు.. ఈ ఒక్కటి చాలు..!



తెల్లజుట్టును నల్లగా మార్చేందుకు రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్‌ను వాడుతుంటారు. కానీ ఈ రకమైన ఉత్పత్తులు మీ జుట్టును తాత్కాలికంగా నల్లగా చేసే రసాయనాలను ఉపయోగిస్తాయని, అవి దీర్ఘకాలంలో తీరని నష్టాన్ని కలిగిస్తాయని మీకు తెలుసా? అందుకే సహజసిద్ధంగా జుట్టును నల్లగా మార్చుకోవడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. అందుకు ఒక మంచి రెసిపీని కూడా సూచించారు. దానికోసం పెద్దగా కష్టపడనక్కర్లేదు కూడా. మన వంటింట్లో ఎప్పుడూ రెడీగా ఉండేదే.. అదే కాఫీపొడి. అవును, ఇది తెల్లజుట్టును నల్లగా మార్చడంలో అద్భుతంగా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగో చూద్దాం. సహజంగా తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి కాఫీ నుండి రంగును తయారు చేసుకోవచ్చు. దీని కోసం, రెండు పెద్ద చెంచాల కాఫీ పొడి, ఒక కప్పు కండీషనర్ తీసుకోండి. ఈ రెండింటినీ బాగా కలపండి. తర్వాత ఆ పేస్ట్‌ని జుట్టుకు బాగా పట్టించి గంటపాటు అలాగే ఉంచాలి. అప్పుడు మీ జుట్టును నీటితో మాత్రమే కడగాలి. షాంపూ వాడకూడదు. అలాగే మరో విధానంలో కాఫీపొడి తీసుకొని అందులో అలోవెరా జెల్ కలపండి. ఇప్పుడు ఈ పేస్ట్‌ని జుట్టుకు పట్టించి గంటపాటు అలాగే ఉంచాలి. తర్వాత మీ జుట్టును సాధారణ నీటితో కడగాలి. ఇప్పుడు కూడా షాంపూ ఏమాత్రం ఉపయోగించకూడదు. కాఫీ తెల్లని జుట్టును నల్లగా మార్చడానికి చాలా బాగా పనిచేస్తుంది. ఇది హెన్నా కంటే ఎక్కువ ప్రయోజనకరం. కాఫీ మీ జుట్టుకు సహజంగా పోషణను అందిస్తుంది, ఇది జుట్టుకు అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. బ్రౌన్ కలర్ జుట్టు సహజంగా కూల్ గా కనబడేలా చేస్తుంది. కాఫీపొడితో మీ జుట్టు చక్కని మెరుపు సంతరించుకుంటుంది. కాఫీ లోపలి నుండి జుట్టుకు మెరుపు తెచ్చేలా పనిచేస్తుంది. దీనితో పాటు, ఇది తలలో కొల్లాజెన్‌ను పెంచుతుంది. కాబట్టి మెరిసే జుట్టు కావాలంటే కాఫీని ఇలా వాడండి. అంతేకాదు, కాఫీ జుట్టుకి మంచి కండీషనర్ కూడా. మీ జుట్టు లోపలి నుండి తేమగా ఉండేలా కాఫీ పనిచేస్తుంది. కాఫీలోని గుణాలు మీ జుట్టును సహజంగా సిల్కీగా చేస్తాయి. ఈ సూచనలు అన్నీ కేవలం మీకు అవగాహన కోసం మాత్రమే.. వీటిని ప్రయోగించేముందు నిపుణుల సలహాకూడా తీసుకుంటే మంచిది.

# ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగండి.. దీని లాభాలు చూస్తే షాకవుతారు.!

బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. కొందరు పచ్చి బెండకాయలు కూడా తింటారు. అయితే బెండకాయను నీటిలో నానబెట్టి, ఆ నీటిని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. నాలుగు లేత బెండకాయలు తీసుకొని వాటిని శుభ్రంగా కడిగి, నిలువుగా, అడ్డంగా ముక్కలుగా కోసి మంచినీటిలో రాత్రంతా నానబెట్టి, ఉదయం ఆ నీటిని వడపోసి తాగాలి. దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి,బి, ఫోలిక్ యాసిడ్, పుష్కలంగా ఉంటాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో విటమిన్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ఛాయలు తగ్గిస్తుంది. మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ మంచి ఔషధం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయలు నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. ముఖ్య గమనిక ఏంటంటే ఇప్పుడు మనం చెప్పుకున్న విషయాలన్నీ కేవలం అవగాహన కోసం మాత్రమే.. వీటిని ప్రయోగించేముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.



# మధుమేహం ఉన్నవారికి ఏ పిండి రొట్టె షుగర్ లెవల్స్ పెంచదు!



బ్రెడ్, పిజ్జా, బర్గర్, పాస్తా వంటి ఆహారాలు చాలా మందికి ఇష్టం. అయితే అవి ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. బ్రెడ్ నుండి పాస్తా వరకు ఈ రకమైన ఆహారాలు పిండితో తయారు అవుతాయి. అయితే పిండి శరీరానికి ప్రమాదం కలిగించేది. పిండితో చేసిన ఆహారాన్ని తినడం వల్ల బరువు పెరుగుతారు. ఊబకాయం వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. ఇది టైప్-2 మధుమేహం, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిండితో చేసిన బ్రెడ్‌కు కూడా దూరంగా ఉండాలి. డయాబెటిస్‌లో పిండితో చేసిన ఆహారాలు అస్సలు పని చేయవు. మీరు పిండికి బదులుగా రొట్టె చేయడానికి ఎలాంటి పిండిని ఉపయోగిస్తారు? మీరు గోధుమ పిండి లేదా సాదా పిండి బ్రెడ్ తినవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇంకా ఎలాంటి పిండిని తినవచ్చో తెలుసుకుందాం. రాగుల పిండిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మధుమేహం, కొలెస్ట్రాల్, ఊబకాయంతో బాధపడేవారు రాగుల పిండిని ఉపయోగించవచ్చు. గ్యాస్, అజీర్ణ సమస్యల నుండి విముక్తి పొందడానికి జొన్న పిండిని ఉపయోగించండి. మీరు గ్లూటెన్ రహిత ఆహారం కోసం చూస్తున్నట్లయితే, మీరు జొన్న పిండితో చేసిన రొట్టెని ప్రయత్నించవచ్చు. ఇది గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఓట్స్‌తో చేసిన పిండిని తినవచ్చు. ఈ మిల్లెట్ లాంటి తృణధాన్యాల పిండితో చేసిన రొట్టెలు పిండి ఆధారిత ఆహారాల కంటే చాలా ఆరోగ్యకరమైనవి. అవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. గరం పిండి, జొన్నలు, రాగుల పిండి వంటివి మార్కెట్‌లో సులభంగా దొరుకుతాయి. మీరు కొబ్బరి పిండిని కూడా ఉపయోగించవచ్చు. డయాబెటిక్ రోగులకు కొబ్బరి పిండి మేలు చేస్తుంది. కొబ్బరి పిండితో కుకీలు, లడ్డూలు, రొట్టెలు చేస్తే మంచిది. బాదం పిండిని ఇతర పిండి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. బాదం పిండిలో అధిక ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మీరు కేకులు, మఫిన్లు చేయడానికి బాదం పిండిని ఉపయోగించవచ్చు. ఈ పిండితో చేసిన ఆహారాన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. (ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. వీటిని అనుసరించే ముందు నిపుణులను సంప్రదించండి.

# పాదాల్లో కనిపించే ఈ లక్షణాలు.. గుండెపోటుకు సంకేతం కావొచ్చు..



ఇటీవల గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. చిన్న వయసు వారు కూడా గుండె పోటుకు గురికావడం అందరినీ కలవరపెడుతోంది. అయితే గుండె జబ్బులను త్వరగా గుర్తించి, చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తుంటారు. పలు రకాల లక్షణాల ఆధారంగా గుండెపోటును ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి ఓ లక్షణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలివేటెడ్ కొలెస్ట్రాల్, కాళ్ల వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతాలుగా నిపుణులు చెబుతున్నారు. కాళ్లలో వాపు గుండె వైఫల్యానికి సంకేతంగా నిపుణులు చెబుతున్నారు. రక్తప్రసరణలో సమస్యలు కూడా గుండె వైఫల్యానికి కారణమ తెలిసిందే. రక్త ప్రసరణలో సమస్య ఉంటే.. పాదాలలో నీరు నిండుతుంది. దీంతో ఇది పాదం వాపునకు దారి తీస్తుంది. అందుకే కాళ్లలో వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతంగా చెబుతుంటారు. అందుకే కాళ్లు వాపునకు గురైతే ఎట్టి పరిస్థితుల్లో లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పాదాలు, చీలమండలు, పొత్తికడుపు వాపు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాళ్లు, పాదాలలో వాపును పెరిఫెరల్ ఎడెమా అంటారు. దీంతో కాళ్లు బరువుగా ఉంటాయి. చర్మంలో కూడా వాపు లక్షణాలు కనిపిస్తాయి. బూట్లు ధరించడంలో ఇబ్బంది ఉంటుంది. అలాగే వాపు కూడా పాదాలు వేడిగా, గట్టిగా మారడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ చిట్కాలు పాటించాలి..చెడు కొలెస్ట్రాల్ పెరుగుదల గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుందని తెలిసిందే. అలాంటి పరిస్థితిలో, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆయిల్ ఫుడ్‌ను వీలైనంత వరకు తగ్గించాలి. ప్రతీ రోజూ కచ్చితంగా వ్యాయామం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉప్పును పూర్తిగా తగ్గించాలి. శరీరంలో సోడియం పరిమాణం పెరిగితే అది వాపునకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో సమయాన్ని వృథా చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు.

# జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్.. పరిశోధనల్లో వెల్లడి



శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్సిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది అధిక బలహీనత, అలసట కలిగిస్తుంది. రోగి ఇటువంటి స్థితిలో జున్ను తింటే, త్వరగా కోలుకుంటాడని నిపుణులు అంటున్నారు. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# వ్యాపారం

## మార్కెట్‌ను శాసిస్తున్న ఈవీ కార్లు.. స్పీడ్ అండ్ లుక్స్‌లో వీటికి ఏవీ సాటిరావంతే



రిమాక్ నెవెరా సూపర్ ఈవీ కారు ఎలక్ట్రిక్ మోటార్లు 1,914 బీహెచ్‌పీ పవర్‌తో వస్తుంది. ఈ కారు 2,360 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.74 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు 415 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకుంటుంది. రిమాక్ ఆటోమొబిలిటీకు సంబంధించిన క్రొయేషియన్ కార్ కంపెనీ ఈ కారు తయారు చేస్తుంది. పినిన్ఫారినా బాటిస్టా ఈవీ కారు 1877 బీహెచ్‌పీ పవర్, 2,300 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.89 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు గరిష్ట వేగం 350 కిలోమీటర్లుగా ఉంటుంది. ఈ కారు బ్యాటరీ ప్యాక్ రిమాక్ ద్వారా సరఫరా చేస్తుంది. ఈ కారు మొత్తం కార్బన్ ఫైబర్తో తయారు చేశారు. పినిన్ఫారినా బాటిస్టా ఓ స్టైలిష్ కారు అని ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అమెరికన్ ఈవీ కార్ మేకర్ అయిన లూసిడ్ లూసిడ్ ఎయిర్ సఫెర్ పేరుతో మొట్టమొదటి ఈవీ కారును రిలీజ్ చేసింది. టెస్లా మోడల్ ఎస్‌కు పోటీగా ఈ కారును రిలీజ్ చేశారు. ఈ కారులో ఉండే శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటార్‌తో 1,234 బీహెచ్‌పీ పవర్, 1,939 ఎన్ఎం టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.89 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు 330 కిలో మీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోతుంది. పోర్షే టైకాన్ టర్బో జీటీ అనేది టైకాన్‌కు సంబంధించిన విప్లవాత్మక ఎడిషన్ టర్బో జీటీ కారు 1,019 బీహెచ్‌పీ పవర్‌తో 1,340 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 2.1 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు గంటకు 305 కిలో మీటర్ల వేగంతో దూసుకుపోతుంది. టెస్లా మోడల్ ఎస్ టెస్లాస్‌కు చెందిన ప్లాయిడ్ వెర్షన్ 1,020 బీహెచ్‌పీ పవర్‌తో 1,420 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది కేవలం 2.1 సెకన్లలో 0-100 కిలో మీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ కారు గరిష్టంగా 320 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది.

## ద్విచక్ర వాహనాదారులకు పండగే.. ఏప్రిల్‌లో ఆ టూ-వీలర్స్ లాంచ్



కొత్తగా బైక్ లేదా స్కూటర్ కొనాలనుకునే వారు ప్రతి నెలా ఏయే మోడల్స్ బైక్లు, స్కూటర్ లాంచ్ అవుతాయో? ఎదురుచూస్తూ ఉంటారు. ముఖ్యంగా ప్రతి ఏడాది మార్చి వరకూ కొత్త బైక్స్‌ను ఎవరూ కొనడానికి ఇష్టపడరు. పాత ఇంజిన్ తయారీ సంవత్సరంతో వస్తుందనే భయంతో ఆ జోలికి వెళ్లరు. అయితే ఏప్రిల్ నుంచి ఇంజిన్ తయారీ సంవత్సరం అప్‌డేట్ అవుతందనే ఉద్దేశంతో కొనుగోళ్లకు ఆసక్తి చూపుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెలలో బైక్ తయారీ కంపెనీలు కూడా సరికొత్త బైక్స్‌ను లాంచ్ చేస్తూ ఉంటాయి. మారుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఎలక్ట్రిక్ స్కూటర్లను ప్రజలు ఇష్టపడుతున్నారు. కాబట్టి ఈ నెలలో వాటి లాంచ్‌లు కూడా ఆకట్టుకుంటున్నాయి. కాబట్టి ఏప్రిల్‌లో లాంచ్ అయ్యే ఎలక్ట్రిక్ స్కూటర్లతో పాటు బైక్‌ల గురించి వివరాలను తెలుసుకుందాం. ఆంపియర్ ఎన్ఎక్స్‌జీ ఎలక్ట్రిక్ ఏప్రిల్‌లోనే లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ స్కూటర్ తక్కువ నిర్వహణతో అసాధారణమైన పనితీరును అందిస్తుంది. ఈ స్కూటర్‌ను ఒకే ఛార్జ్‌పై 100-120 కిలోమీటర్ల మైలేజ్ అందిస్తుంది. అందువల్ల ఆంపియర్ ఎన్ఎక్స్‌జీ పట్టణ ప్రజలకు అనువుగా ఉండేలా రూపొందించారు. వినూత్న ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు ప్రసిద్ధి చెందిన ఏథర్‌కు చెందిన ఏథర్ రిజ్టా కూడా ఈ నెలలో లాంచ్ చేస్తున్నారు. సొగసైన డిజైన్, ఆకట్టుకునే పనితీరు సామర్థ్యాలతో ఈ-స్కూటర్ ప్రీమియం ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్ల ప్రమాణాలను పునర్నిర్వచించటానికి సెట్ చేస్తుంది. ఈ స్కూటర్ ఇది రైడర్‌లకు మునుపెన్నడూ లేని విధంగా అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది. బీఎండబ్ల్యూ ఆర్ 1300 జీఎస్ కూడా ఈ ఏప్రిల్‌లో భారతీయ మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ బైక్ అడ్వెంచర్ టూర్స్ కోరుకునే వాళ్లను ఆకర్షిస్తుంది. రైడింగ్‌లో థ్రిల్ కోరుకునే ఈ బైక్ మంచి రైడింగ్ అనుభవాన్ని అందిస్తుంది. బజాజ్ కంపెనీ కూడా పవర్-ప్యాక్డ్ పల్సర్ 400ని ఈ నెలలోనే విడుదల చేసే అవకాశం ఉంది. అడ్రినలిన్-పంపింగ్ పనితీరుతో పల్సర్ 400 సెగ్మెంట్‌లో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయడానికి సిద్ధంగా ఉంది. ఇది రైడర్‌లకు ఉత్తేజకరమైన ప్రయాణాన్ని అందిస్తుంది. కేటీఎం, రాయల్ ఎన్‌ఫీల్డ్ (ఊహిస్తున్న క్లాసిక్ 350 బాబర్‌తో), సుజుకి జీఎస్ఎక్స్-8ఎస్‌ను ఏప్రిల్ నెలలోనే ఆవిష్కరించే అవకాశం ఉందని నిపుణులు వివరిస్తున్నారు.

## ఈ కంపెనీ గురించి తక్కువ మందికి తెలుసు! దీని షేర్ ఎంత లాభమో తెలుసా?




గ్లోబల్ వీసా ప్రాసెసింగ్, పౌరులకు ప్రభుత్వం అందించే సేవల అవుట్‌సోర్సింగ్ సర్వీసులు.. ఇవన్నీ అవుట్ సోర్సింగ్ మార్కెట్ లో ఓ భాగం. ఈ సెక్టార్ కు సంబంధించి ఏకైక లిస్టెడ్ కంపెనీ ఇంటర్నేషనల్. ఈ వ్యాపారానికి ఎక్కువ ఆస్తులు, మూలధనం అవసరం లేదు. నగదు ఉత్పత్తి బలంగా ఉంటుంది. ఇక వృద్ధి కోసం ఎక్కువ డబ్బును వెచ్చించాల్సిన అవసరం లేదు. వీటన్నింటితో పాటు, ప్రయాణ రంగంలో గ్లోబల్ రికవరీని దృష్టిలో ఉంచుకుని చూస్తే.. ఇది బలమైన సంస్థ. 2005వ సంవత్సరంలో పోర్చుగల్ రాయబార కార్యాలయానికి సేవలను అందించడం ప్రారంభించింది. కంపెనీ వ్యాపారం ఇలా ప్రారంభమైంది. మార్కెట్ వాటా ప్రయాణాల పెరుగుదల, మేజర్ కాంట్రాక్టుల రెన్యువల్ తో మెరుగుపడుతుందని భావిస్తున్నారు. అభివృద్ధిని ప్రోత్సహించడానికి, కంపెనీ ప్రభుత్వం నుండి పౌరుల సేవలు అంటే బ్యాంకింగ్ కరస్పాండెన్స్.. అంటే వ్యాపారంలోకి విస్తరిస్తోంది. వీసా ప్రాసెసింగ్, కాన్సులర్.. అంటే వ్యాపారం.. అసెట్ లైట్ లాంటిది. అంటే, ఆస్తుల కోసం పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. మరి ఈ కంపెనీ తక్కువ మందికే తెలిసినా.. దీని షేర్ ఎంత లాభమో తెలుసుకోవాలంటే ఈ వీడియో చూడాల్సిందే.

# బ్యాంకింగ్ సమస్యలు వేధిస్తున్నాయా..?

## వారికి ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కారం



ఇటీవల కాలంలో బ్యాంకింగ్ కస్టమర్లు విపరీతంగా పెరిగారు. కస్టమర్లు తరచుగా అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. వారి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కోరుకుంటారు. ఏటీఎం ఉపసంహరణలు, బౌన్స్ అయిన చెక్కులు, కనీస నిల్వలను నిర్వహించడంలో వైఫల్యం వంటి సేవలకు బ్యాంకులు విధించే అధిక రుసుములను కస్టమర్లు తరచుగా ఉదహరించే సాధారణ ఫిర్యాదులు ఉన్నాయి. కొన్ని ఫిర్యాదులు వ్యక్తిగత బ్యాంకులకు అంతర్గతంగా ఉంటాయి. బ్యాంకింగ్ ఇన్నర్ సర్కిల్స్ నుంచి పరిష్కారం అవసరం. ఇది సరిపోని కస్టమర్ సేవ వంటి సమస్యలను కలిగి ఉండవచ్చు. ఖాతాదారులు తరచూ బ్యాంకులు అందించిన సబ్‌పార్ కస్టమర్ సేవ గురించి బాధపడుతున్నారు. సుదీర్ఘ నిరీక్షణతో పాటు కస్టమర్ కేర్ నుంచి సరైన స్పందన రాకపోవడం వల్ల ఎవరికి చెప్పుకోవాలో? తెలియక ఇబ్బందిపడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం. అనధికారిక లావాదేవీలు, ఫిషింగ్, గుర్తింపు దొంగతనంతో సహా అనేక మోసపూరిత కార్యకలాపాలు కస్టమర్ల ద్వారా నివేదించారు. అదనంగా ఆలస్యమైన లేదా విజయవంతం కాని లావాదేవీలు, సరికాని బ్యాలెన్స్ డిస్‌ప్లేలు మరియు సిస్టమ్ లోపాలు వంటి ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవల్లో ఎదురయ్యే సాంకేతికపరమైన చిక్కులకు ఫిర్యాదులు విస్తరించాయి. అధిక వడ్డీ రేట్లు విధించడం, వెల్లడించని రుసుములు విధించడం, అయాచిత రుణాలను అందించడం వంటి బ్యాంకుల ద్వారా అన్యాయమైన రుణ విధానాలపై కస్టమర్లు ఫిర్యాదులు చేశారు. బీమా పాలసీలు, మ్యూచువల్ ఫండ్‌లు, క్రెడిట్ కార్డ్‌లతో సహా ఆర్థిక ఉత్పత్తులపై బ్యాంకులు తప్పుగా సూచించడంపై అనేక మంది కస్టమర్‌లు ఫిర్యాదులు చేశారు. ఇందులో నిబంధనలు మరియు షరతులకు సంబంధించిన పూర్తి సమాచారం అందించబడలేదు. భారతదేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అంబుడ్స్‌మన్‌కి ఫిర్యాదు చేయడం, దాని స్థితిని పర్యవేక్షించడం సూటిగా, అప్రయత్నంగా మారింది. అంబుడ్స్‌మన్ నుంచి సహాయం కోరే ముందు మొదట సంబంధిత బ్యాంకులో ఫిర్యాదును దాఖలు చేయడం తప్పనిసరి అని కస్టమర్‌లు తెలుసుకోవాలి. ఫిర్యాదు చేసిన 30 రోజులలోపు బ్యాంకు నుంచి ఎలాంటి స్పందన రాకపోతే లేదా ఫిర్యాదు పూర్తిగా లేదా పాక్షికంగా బ్యాంకు తిరస్కరిస్తే తదుపరి చర్య కోసం దానిని అంబుడ్స్‌మన్‌కు పంపవచ్చు. ఫిర్యాదు ఇలా ఏదైనా బ్యాంక్ ఎన్‌బీఎఫ్‌సీ లేదా చెల్లింపు సిస్టమ్ పార్టిసిపెంట్‌పై మీ ఫిర్యాదును సంబంధిత ఎంటిటీ తిరస్కరిస్తే లేదా మీకు సంతృప్తికరంగా పరిష్కరించకపోతే మీరు ఇప్పుడు ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లోని సీఎంఎస్‌కు ఫిర్యాదు చేయాలి. అనుకూలమైన ఆన్‌లైన్ ఫిర్యాదు దాఖలు, ట్రాకింగ్, అప్పీళ్ల ప్రారంభానికి ఏకీకృత ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుంది. సీఎంఎస్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేసిన అన్ని ఫిర్యాదులు ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌కు సంబంధించిన కార్యాలయానికి లేదా ఆర్‌బీఐకు సంబంధించిన ప్రాంతీయ కార్యాలయాలకు పంపుతారు. ఈ వెబ్‌సైట్ అత్యంత వినియోగదారు-స్నేహపూర్వకంగా ఉంది. ఫిర్యాదును ఎలా ఫైల్ చేయాలి? ఫైల్ చేయడానికి అవసరమైన వివరాలు/పత్రాలు, ట్రాకింగ్ విధానాలు, అంబుడ్స్‌మన్‌కు వ్యతిరేకంగా అప్పీళ్లను దాఖలు చేయడానికి సూచనలను అందిస్తుంది. అదనంగా ఇది చిరునామాలు, మెయిలింగ్ జాబితాలతో సహా వినియోగదారుల రక్షణ సెల్‌ల కోసం సంప్రదింపు సమాచారాన్ని అందిస్తుంది.

## అనుమానమే ఆదా చేసింది.. మోసగాళ్లకు అదిరే జర్క్ ఇచ్చిన లాయర్




ప్రఖ్యాత లాజిస్టిక్స్ కంపెనీ, లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన వారిగా నటిస్తూ మోసగాళ్లు ముంబైకి చెందిన మహిళా న్యాయవాది నుండి రూ.80 లక్షలను స్వాహా చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఆమె అప్రమత్తంగా ఉండడం వల్ల ఎలాంటి ఆర్థిక నష్టం జరగలేదు. పోలీసుల కథనం ప్రకారం మోసగాళ్లు ఇటీవల 30 ఏళ్ల న్యాయవాదిని సంప్రదించారు. ఆమె ఇరాన్‌కు పంపడానికి ప్రయత్నించిన ప్యాకేజీలో సింథటిక్ డ్రగ్ ఎల్ఎస్‌డీ ఉందని ఆమెను భయపెట్టి కేసు పెడతామని బెదిరించి డబ్బు కొట్టేదామని ప్లాన్ వేశారు. అయితే ఆ లాయర్ ఎలా తెలివిగా వ్యవహరించి మోసాన్ని బయటపెట్టిందో? ఓ సారి తెలుసుకుందాం. తాము ఒక ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి చెందినవారమని, మీరు పంపిన పార్శిల్‌లో అనుమానిత పదార్థాన్ని వారు కనుగొన్నారని వారు ఆమెకు చెప్పారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదైందని, కేసును మూసివేయడానికి ఆమె ఆధార్, పాన్ కార్డ్ వివరాలను కోరారు. ఆ తర్వాత వారు ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీనియర్ పోలీసు అధికారి అని చెప్పి మరో వ్యక్తికి ఫోన్‌ను బదిలీ చేసినట్లు నటించారు. కేసు నుంచి బయటపడటానికి కాల్ చేసిన వ్యక్తి తన బ్యాంక్ ఖాతా నుండి 80 లక్షల రూపాయల చెక్కును అతను పేర్కొన్న ఖాతాలో జమ చేయమని కోరాడు.. అది ప్రామాణికమైనదిగా కనిపించడానికి వారు ఆమెకు అగ్రిమెంట్ కాపీని పంపారు. అయితే కేసు భయంతో ఆ న్యాయవాది తన బ్యాంకు ఖాతా వివరాలను కూడా మోసగాళ్లతో పంచుకున్నారు. అయితే ఆమెకు అనుమానం వచ్చి దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకుని బాంద్రా పోలీసులను ఆశ్రయించింది. అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అవగాహనతోనే సమస్యలు దూరం భారతీయ కస్టమ్స్ పేరుతో జరుగుతున్న మోసాలపై గత ఏడాది ఆగస్టులో ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. భారతీయ కస్టమ్స్ పేరుతో వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలో కస్టమ్స్ డ్యూటీని చెల్లించాలని డిమాండ్ చేస్తూ మోసపూరిత కాల్‌లు, ఇమెయిల్‌లు, మెసేజ్‌లు, సోషల్ మీడియా పోస్ట్‌లకు బలైపోవద్దని కోరింది. వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో కస్టమ్స్ డ్యూటీ చెల్లించడానికి భారతీయ కస్టమ్స్ ఎప్పుడూ కాల్ చేయదని లేదా ఎస్ఎంఎస్‌లను కూడా పంపదని మంత్రిత్వ శాఖ పేర్కొంది. భారతీయ కస్టమ్స్ నుండి అన్ని కమ్యూనికేషన్లు సీబీఐసీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో ధ్రువీకరించే డాక్యుమెంట్ ఐడెంటిఫికేషన్ నంబర్ (డీఐఎన్)ని కలిగి ఉంటాయని వివరించింది.

## ఇది కదరా మామ సక్సెస్ అంటే..! ఆ వ్యాపారంతో అందరూ 'చెప్పు'కునే పేరు



ప్రస్తుత రోజుల్లో యువత ఆలోచనా విధానాలు మారుతున్నాయి. గతంలో బాగా చదివి మంచి ఉద్యోగం తెచ్చుకుందామనుకునే భావించేవారు. కానీ మారుతున్న ఆలోచనా విధానాల్లో భాగంగా చాలా మంది యువత ప్రస్తుతం ఉద్యోగం కంటే వ్యాపారమే మేలని వ్యాపారాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇలానే కర్నాల్ నివాసి అయిన అర్పిత్ మదన్, అతని స్నేహితుడు కలిపి ఆర్టిస్టిక్ నారీ స్టార్టప్ కంపెనీను ప్రారంభించారు. ఆకట్టుకునే పేరుతో ఈ బ్రాండ్, వినూత్న డిజైన్‌లతో చెప్పులు, బ్యాగ్‌లను తయారు చేస్తూ ఉంటారు. అర్పిత్, అతని ఫ్రెండ్ వారి సృజనాత్మక డిజైనింగ్ నైపుణ్యాలతో మామూలుగా కనిపించే పాదరక్షలను కూడా ప్రత్యేకంగా తయారు చేసి యువత మనస్సును దోచుకుంటుంటున్నారు. చెప్పులు, హై-హీల్స్, ఫ్లాట్లు లేదా స్లయిడర్‌లు అయినా పాదరక్షలకు సంబంధించిన ప్రతి ఉత్పత్తిని వీరు స్టైలిష్‌గా డిజైన్ చేయడంతో వీరి ఉత్పత్తులను యువత ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్టిస్టిక్ నారీ బ్రాండ్‌తో వీళ్లు ఎలా సక్సెస్ అయ్యారో? ఓసారి తెలుసుకుందాం. మొదట్లో ఇద్దరితో ప్రారంభమైన ఆర్టిస్టిక్ నారీ ఇప్పుడు 6-7 మందితో నడుస్తుంది. ముఖ్యంగా డిజైన్ చేయడం అర్పిత్‌కు మొదటి నుంచి ఇష్టం. అందువల్ల అతను తన అభిరుచికి అనుగుణంగా వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఇటీవల వీరు కర్నాల్, హర్యానాలో జరిగిన ఎగ్జిబిషన్‌లో వీళ్లు స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్పిత్ తమ విజయ రహస్య విషయాలను పంచుకున్నాడు. తాము గత సంవత్సరం ఆర్టిస్టిక్ నారీపై తమ పనిని ప్రారంభించామని, ప్రజలు తమ వ్యాపార వెంచర్ కింద రూపొందించిన ఉత్పత్తులను ఇష్టపడ్డారని చెప్పారు. కళాత్మక నారి తమ మొదటి యూనిట్‌ను స్థాపించినప్పటి నుంచి విజయాన్ని సాధించిందని ఆయన అన్నారు. ఈ రోజు తన స్టార్టప్ వ్యవస్థాపక ప్రపంచంలో భారీ పురోగతిని సాధిస్తున్నందుకు అర్పిత్ సంతోషంగా ఉన్నాడు. అర్పిత్ తన బ్రాండ్‌కు సంబంధించిన యూఎస్‌పీ గురించి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా బూట్లు, బ్యాగ్‌లు వంటి ఉత్పత్తులను రూపొందిస్తున్నాడు. వారు తమ సేవలతో సంతృప్తి చెందిన అనుభూతిని కలిగించే కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా పని చేస్తున్నానని వివరించాడు. అలాగే అర్పిత్ స్నేహితురాలు కూడా స్టార్టప్ వెంచర్ గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ముఖ్యంగా జీ కలెక్షన్ హీల్స్, ఫ్లాట్‌లు, స్లైడర్‌లు మొదలైన అన్ని రకాల ఉత్పత్తులను డీల్ చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా వినియోగదారులకు రాయితీలను అందించకపోయినా సౌకర్యానికి పెద్దపీట వేస్తున్నామని వివరించారు. చెప్పులపై అద్భుతమైన డిజైన్‌లను రూపొందించిన కర్లీ మెస్ అనే మరో ఇన్‌ఫ్లుయెన్సర్‌తో ఆర్టిస్టిక్ నారీకు సంబంధించి తాజా సహకారం ఉంది. ఆమె పాదరక్షలపై సరైన రూపురేఖలను తయారు చేయడం ద్వారా ప్రారంభించి, ఆపై వాటికి వాటర్ కలర్‌లను పూయడం ప్రారంభించింది. పాదరక్షల ఆకర్షణకు జోడించిన ప్రతి రంగును వర్తించేటప్పుడు ఆమె జాగ్రత్తగా ఉంటుంది. ముఖ్యంగా ఆర్టిస్టిక్ నారీ కంపెనీ డిజైన్ చేసిన ఉత్పత్తులు ఏ కంపెనీ చేయలేదని అందువల్ల ప్రజాదరణ సాధ్యమైందని ఆ కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు.

## రియల్‌మీ నుంచి మరో బడ్జెట్ ఫోన్.. ఇవీ స్పెషిఫికేషన్స్..!




ప్రముఖ చైనా టెక్నాలజీ సంస్థ రియల్‌మీ మరో బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్ రియల్‌మీ 12ఎక్స్ 5జీ మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.11,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.13,999, 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.14,999 పలుకుతుంది. 45వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్‌తో కూడిన డ్యుయల్ రేర్ కెమెరా, మీడియాటెక్ డైమెన్సిటీ 6100ం ప్రాసెసర్‌తో పని చేస్తుంది. ట్విలైట్ పర్పుల్, వుడ్ లాండ్ గ్రీన్ కలర్ ఆప్షన్లు, మూడు స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది. రియల్‌మీ 12ఎక్స్ 5జీ ఎర్లీబడ్ సేల్స్ కింద మంగళవారం సాయంత్రం ఆరు గంటల నుంచి 8 గంటల వరకూ రియల్‌మీ ఇండియా వెబ్ సైట్, ప్రధాన ఈ-కామర్స్ వెబ్ సైట్లలో ఈ ఫోన్ బుక్ చేసుకోవచ్చు. 4జీబీ ర్యామ్ వేరియంట్ రూ.10,999, 6జీబీ ర్యామ్ వేరియంట్ రూ.11,999, 8 జీబీ ర్యామ్ వేరియంట్ రూ.13,999లకు లభిస్తాయి. రియల్‌మీ 12ఎక్స్ 5జీ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.72-అంగుళాల ఫుల్ హెచ్డీం (2400ఐ1080 పిక్సెల్స్ రిజొల్యూషన్) డిస్ ప్లే కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 8- మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా ఉంటాయి. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్ మీ యూఐ 5.0 వర్షన్ ఓఎస్ పై పని చేసే ఈ ఫోన్ లో మీడియాటెక్ డైమెన్సిటీ 6100ం ప్రాసెసర్ ఉంటుంది. ఇంతకుముందు రియల్‌మీ 12 5జీ ఫోన్‌లో మాదిరిగా డైనమిక్ బటన్, ఎయిర్ గెస్చర్, మినీ క్యాప్సూల్ 2.0 ఫీచర్లు ఉంటాయి. రియల్‌మీ 12ఎక్స్ 5జీ ఫోన్ 45వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. ఒకసారి ఫుల్ చార్జింగ్ చేస్తే 645 గంటలు స్టాండ్ బై, 34.5 గంటలు ఫోన్ కాల్, 81.3 గంటలు మ్యూజిక్, 15.9 గంటలు బ్యాకప్ సపోర్ట్ కలిగి ఉంటుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ తో వస్తున్నది. డ్యుయల్ స్టీరియో స్పీకర్స్, 3.5 ఎంఎం ఆడియో జాక్ కలిగి ఉంటది. 5జీ, 4జీ, 3జీ, 2జీ, వై-ఫై, బ్లూటూత్ 5.3, జీపీఎస్, ఎఫ్ఎం రేడియో, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటది.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన సూచీలు..

దేశీయ బెంచ్ మార్క్ సూచీలు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలోని ప్రతికూల పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,022.30 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 73,743.77 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న సెన్సెక్స్.. 74,099.78 పాయింట్ల గరిష్ఠానికి చేరుకున్నది. చివరకు 110.64 పాయింట్ల నష్టంతో 73,903.91 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 8.70 పాయింట్లు పతనమై.. 22,453.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,686 షేర్లు పెరిగాయి. 1,015 షేర్లు క్షీణించగా.. మరో 111 షేర్లు మారలేదు. నిఫ్టీలో హీరో మోటోకార్ప్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ మరియు ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ టాప్ లూజర్‌గా నిలిచాయి. టాటా కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్, ఎంఅండ్ఎం, బీపీసీఎల్, బజాజ్ ఆటో, అదానీ పోర్ట్స్ లాభాల్లో పయనించాయి. సెక్టార్లలో రియల్టీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, మీడియా, పవర్, ఆటో 1-2 శాతం లాభపడ్డాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టెలికాం సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం క్షీణించాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒకశాతం చొప్పున పెరిగాయి.



# కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్

హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఫ్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది.




# దేవర -2 కోసం శివకు సెలవిచ్చా

## ఎన్టీఆర్ ఆసక్తికర విషాయాలు వెల్లడి

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు. 'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలను కుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది.

# దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే

## కథానాయిక మాళవికా మోహనన్

దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుధ్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ప్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.



# జాన్వీతో పుష్ప-3లో స్పెషల్ సాంగ్..!

దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా అతిలోక సుందరి శ్రీదేవి కూతురు, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. అయితే ఈ సినిమా ఆమెకి డ్రీమ్ కాలేకపోయింది. ఆమె పాత్రకు సినిమాలో పెద్ద స్కోప్ లేకపోవడంతో సినీ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాగా, ఆమె సొగసు, డాన్సులకు మాత్రం ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ ప్రాజెక్ట్స్ తో పాటు చరణ్-బుచ్చి బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇదిలా ఉండగానే టాలీవుడ్ కి చెందిన ఓ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జాన్వీపై కన్నేశాడు. ఏమైందని ఆశ్చర్యపోతున్నారా? ఇంతకీ ఏం జరిగిందంటే..సినిమా టికెట్‌లు. సుకుమార్, అల్లు అర్జున్, దేవి శ్రీ ప్రసాద్ ఈ ముగ్గురి కాంబినేషన్ లో పాన్ ఇండియన్ షేక్ చేసిన ఫ్రాంచైజీ 'పుష్ప'. పుష్ప 1 సినిమాలో 'ఊ అంటావా.. ఊఊ అంటావా' అనే స్పెషల్ సాంగ్ తో సమంత ఉర్రూతలూగించా, 'పుష్ప 2'లో శ్రీలీల 'కిస్సిక్'మనిపించింది. ఈ నేపథ్యంలోనే ఓ ఆంగ్ల మీడియా ఛానెల్ 'పుష్ప' మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ తో మాట్లాడుతూ 'పుష్ప 3'లో స్పెషల్ సాంగ్ ఎవరు చేయనున్నారని ప్రశ్నించాడు. దీనికి దేవి సమాధానమిస్తూ.. " 'పుష్ప 2'లోని కిస్సిక్ పాటలో ఎవరు నటించినా అంతర్జాతీయ స్థాయిలో పాపులర్ అవుతారని మాకు ముందే తెలుసు. శ్రీలీల అద్భుతమైన డ్యాన్సర్ కాబట్టి ఆమెను తీసుకుంటే బాగుంటుందని మేకర్స్‌కు చెప్పాను. ఎంతోమంది అగ్ర కథానాయికలు మొదటిసారి నా కంపోజిషన్‌లోనే ప్రత్యేక గీతాల్లో అలరించారు. పూజా హెగ్డే, సమంత, శ్రీలీల, కాజల్ అగర్వాల్ వీళ్లందరూ అగ్రస్థానంలో ఉన్నప్పుడే ఐటెమ్ సాంగ్‌ల్లో నటించారు. ఇక పుష్ప 3 సినిమాలో ఐటెమ్ సాంగ్‌లో కనిపించేవారి గురించి ఎప్పటి నుంచో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై దర్శక నిర్మాతలు తుది నిర్ణయం తీసుకుంటారు. పాట ఆధారంగా హీరోయిన్‌ను ఎంపిక చేస్తారు. మంచి డ్యాన్సర్లు అయితే బాగుంటుంది.





# షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ది ఫ్యామిలీ మ్యాన్-3

ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్‌లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు. సీజన్ 3 ఎక్కువగా నార్త్ ఈస్ట్ ఇండియాలో బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు ప్రకటించింది. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పిల్లలు పెద్దవాళ్లు అవుతారు. ఆయనకు వయసు పెరిగినా సవాళ్లు వెంటాడుతూనే ఉంటాయి. అయితే ఈ సవాళ్లను శ్రీకాంత్ ఎలా ఎదుర్కొన్నాడనేది తెలియాలంటే సీజన్ 3 వచ్చేవరకు ఆగాల్సిందే.



# ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా : సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ %ఘున్ దీఖ్షుఫ్త్రఘుఅం% వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com